


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

శనివారం 07-02-2026 పేజీలు : 16


# అక్రమ మట్టి దోపిడి

- ఎన్సీఎల్ వేక కంపెనీలో అక్రమ మట్టి డంపింగ్
- దౌర్జన్యంగా పరిశ్రమలో మట్టి దందా



నర్సాపూర్ 6 ఫిబ్రవరి (విజన్ఆంధ్ర) నియోజకవర్గ పరిధిలోని హత్నూర మండల్ తురకల ఖానాపూర్ గ్రామ శివారులో గల వేక పరిశ్రమ పక్కకు ప్రైవేట్ పరిశ్రమలో అక్రమంగా మట్టిని డంపింగ్ చేయడం జరుగుతుంది. పారిశ్రామిక యజమానం గత వారం రోజుల నుండి అక్రమ మట్టి రావణ చేస్తూ దోపిడీకి సుమారు 20 నుండి 30 ట్రిప్పర్ల వరకు నడుపుతూ ప్రభుత్వానికి పెద్దగా గండి కొడుతున్న పట్టించుకోని అధికారులు కొందరు మట్టి బకాసురులు మట్టిని అక్రమ రావణ చేస్తూ ప్రభుత్వానికి పెద్ద గండి కొడుతున్న చూసి చూడనట్టుగా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఇరు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ మట్టిని తరలిస్తున్న అక్రమార్కుని పై క్రిమినల్ కేసులు పెట్టి చట్టరీత్యమైన శిక్షలు వేయాలని పలువురు ఆవేదన వ్యక్తం చేసినారు. ఇదిలా ఉండగా రాజకీయ నాయకుల అండదండలతో పారిశ్రామిక యాజమాన్యం ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తిస్తున్నారని ఇరు గ్రామాల ప్రజలు అంటున్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్, ఫిబ్రవరి 06 :( విజన్ ఆంధ్ర) జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ శుక్రవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును గమనించి పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, సిబ్బంది సాత్విక్, విజయేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో అన్ని పార్టీలు నువ్వా నేనా

- ఎమ్మెల్యే ఎన్నికల్లాగా మంత్రి పొన్నం మాజీ ఎమ్మెల్యే వోడితల ప్రచారం హోరాహోరు ప్రచారం
- ఈసారి హుస్నాబాద్ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురేద్దాం కాంగ్రెస్
- ముచ్చటగా మూడోసారి టీఆర్ఎస్ జెండా ఎగిరిద్దాం టీఆర్ఎస్



6 పేజీలో...

## తెలంగాణను దేశంలోనే

# నెం.1 గా తీర్చిదిద్దడమే ధ్యేయం

- ఆదరిస్తే మరింతగా అభివృద్ధి చేసి చూపిస్తాం
- నిజామాబాద్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి
- విధి నిర్వహణలో అమరులైన కానిస్టేబుళ్లు సౌమ్య, ప్రమోద్ కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఎక్స్ గ్రేషియా చెక్కుల అందజేత
- డ్వాక్రా సంఘాలకు రూ. 200 కోట్ల రుణాలు పంపిణీ
- రూ. 700 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- నిజామాబాద్ జిల్లాపై వరాల జల్లు కురిపించిన సీ.ఎం



నిజామాబాద్, ఫిబ్రవరి 06 :( విజన్ ఆంధ్ర) అన్ని కులాలు, అన్ని మతాల వారికి సమ ప్రాధాన్యతనిస్తూ, తెలంగాణను అన్ని రంగాలలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా ముందుకువెళు_న్నామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వాన్ని ఆదరిస్తే మరింతగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామని అన్నారు. అధికారం చేపట్టిన రెండేళ్ల కాలంలోనే 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా కొలువుల జాతరను కొనసాగించామని గుర్తు చేశారు. నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలం బర్ధీపూర్ శివారులో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన -- ప్రగతి బాట బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్ నుండి హెలికాప్టర్ లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావులతో కలిసి ముఖ్యమంత్రి సాయంత్రం 4.00 గంటల సమయానికి బర్ధీపూర్ చేరుకోగా, హెలిప్యాడ్ వద్ద ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,

9 పేజీలో...

# కానిస్టేబుల్ సౌమ్య, ప్రమోద్ కుటుంబాలకు ప్రభుత్వ సాయం

## రూ. కోటి చెక్కులను అందించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

ఇటీవల విధి నిర్వహణలో మరణించిన తెలంగాణ ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి సాయం అందజేసింది. దీంతోపాటు, గత సంవత్సరం అక్టోబరు డ్యూటీ చేస్తుండగా దుండగుల చేతిలో కత్తి పోటుకి గురై మృత్యువాత పడిన పోలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబానికి రూ. కోటి ఎక్స్-గ్రేషియా ఇచ్చారు. ఈ సహాయానికి సంబంధించిన చెక్కులను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్వయంగా నిజామాబాద్లో ఆ కుటుంబాలకు స్వయంగా అందజేశారు.



నిజామాబాద్లో జనవరి 23న అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముఠాను పట్టుకునేందుకు ప్రాణాల్ని సైతం లెక్కచేయకుండా సౌమ్య ప్రయత్నించారు. ఈ క్రమంలో అక్రమ రవాణాదారులు ఆమెను వాహనంతో ఢీకొట్టారు. దీంతో తీవ్రగాయాలు కావడంతో హైదరాబాద్ నిమ్స్లో సౌమ్య చికిత్స పొందుతూ మృతిచెందిన విషయం విదితమే.

# కాంగ్రెస్ ప్రజా పాలనలో యూరియా దొరకక ఇబ్బందులు పడుతున్న రైతులు

### చిలుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద ఉద్రిక్తత

### సహకార సంఘానికి తాళం వేసిన రైతులు....

### పురుగుల మందు డబ్బా తో రైతుల ధర్నా

చిలుకూరు, ముద్ర: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన యూరియా యాప్ ను రద్దు చేయాలని చిలుకూరు మండల కేంద్రంలో ఉన్న సొసైటీకి తాళం వేసి నిరసన వ్యక్తం చేసిన రైతులు ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ, పెద్ద సెల్ (టచ్ సెల్ ) ఉన్న రైతులే యాప్ ద్వారా యూరియా ఆన్లైన్ చేసుకుంటున్నారని కీ ప్యాడ్ సెల్ ఫోన్లు ఉన్న రైతుల పరిస్థితి ఏంటి అని ఆవేదన వ్యక్తం చేశారు,వెంటనే ఆన్లైన్ యాప్ రద్దుచేయాలని రైతులు డిమాండ్ చేశారు,యాప్ రద్దు చేయకపోతే యూరియా అందక రైతులకు గత్యంతరం లేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తుందని రైతులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# సోమవారం డిండి ఐ.టి.ఐ కళాశాలలో అప్రెంటిస్ మేళా

నల్గొండ జిల్లా డిండి మండల ఐ.టి.ఐ కళాశాలలో సోమవారం ఐ.టి.ఐ చదువుకున్న నిరుద్యోగులకు ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా( పిఎంఎన్ఏఎం) డిండి ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాలలో నిర్వహిస్తున్నారని ప్రిన్సిపాల్ వీరవల్లి రాధాకృష్ణ తెలిపారు. ఈ అప్రెంటిస్ మేళా లో పలు గుర్తింపు పొందిన కంపెనీలు పాల్గొంటాయని, ఎంపికైన వారికి అప్రెంటిస్ యాక్ట్ ప్రకారం స్టైఫండ్ వస్తుందన్నారు. ఈ అప్రెంటిస్ మేళా కు వచ్చే అభ్యర్థులు వారి అప్రెంటిస్ రిజిస్ట్రేషన్ ప్రొఫైల్ మరియు సర్టిఫికేట్ జిరాక్స్ సెట్ రావాలని అన్నారు. మరిన్ని వివరాలకు 9705182677 నెంబర్ ని సంప్రదించాలని కోరారు.

### శ్రీ జమ్ములమ్మ అమ్మ వారికి వెండి కిరీటము బహూకరించిన నర్మదా రాజశేఖర్ రెడ్డి



గద్వాల ఫిబ్రవరి 06(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణానికి (జమ్మిచేడు) చెందిన నర్మదా రాజశేఖర్ రెడ్డి సుమారు 700 గ్రాముల బరువు గల మిశ్రమ వెండి కిరీటమును శుక్రవారం శ్రీ జమ్ములమ్మ అమ్మవారికి సమర్పించారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్. పురేందర్ కుమార్ తెలిపారు.నర్మదా రాజశేఖర్ రెడ్డికి ఎల్లప్పుడూ శ్రీ జమ్ములమ్మ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుతున్నారు.

# చేవెళ్ల మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ సమరశంఖం

### 18 వార్డుల నాయకులతో విస్తృత స్థాయి సమీక్ష

### -- కార్యచరణపై స్పష్టమైన దిశానిర్దేశం



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర): రాబోయే మున్సిపల్ ఎన్నికలను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమరానికి సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో చేవెళ్ల మున్సిపాలిటీకి కోఆర్డినేటర్‌గా నియమితులైన మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి చేవెళ్ల నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య ని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేందుకు అనుసరించాల్సిన కార్యచరణపై భూపతి రెడ్డి నాయకులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ప్రతి వార్డులో ప్రజా సమస్యలను గుర్తించి, గడపగడపకు కాంగ్రెస్ సందేశాన్ని తీసుకెళ్లాలని, పార్టీ బలాన్ని మరింత పెంచేలా సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేస్తే చేవెళ్ల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించడం ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, వార్డు ఇన్‌చార్జ్‌లు, సీనియర్ కార్యకర్తలు పాల్గొని పార్టీ కార్యక్రమాలపై చర్చించారు. రాబోయే రోజుల్లో మరింత దూకుడుగా ప్రజల మధ్యకు వెళ్లేందుకు కార్యాచరణ రూపొందించనున్నట్లు నేతలు తెలిపారు.

# గజ్వేల్-ప్రజ్ఞాపూర్‌లో కాంగ్రెస్‌కు ఊపందించిన ఎన్నికల ప్రచారం

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో

### వార్డుల వారీగా విస్తృత ప్రచారం



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం ఉత్కంఠభరితంగా కొనసాగుతున్న నేపథ్యంలో, మున్సిపాలిటీ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా నియమితులైన కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ తరఫున విస్తృత ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలోని 2, 5, 6, 17 మరియు 20వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు షహనాజ సమీర్, సారిక, నవ్యశ్రీ, చంద్రమౌళి, వంటేరు కొండల్ రెడ్డి లకు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నర్సా రెడ్డి , సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి కూడా ప్రచారంలో పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. ప్రచార సభలలో మాట్లాడిన కూన శ్రీశైలం గౌడ్, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గమనించాలని పిలుపునిచ్చారు. సన్న బియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు పేదలు, రైతులు, కార్మికుల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకొచ్చాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న నేపథ్యంలో, స్థానిక సంస్థల్లోనూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని ఓటర్లను కోరారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

# పోస్టల్ బ్యాలెట్ సెంటర్ ఏర్పాటు



దేవరకొండ: విజన్ ఆంధ్ర న్యూస్: దేవరకొండ మున్సిపాలిటీలో జరుగనున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ వర్గానికి చెందిన అర్హులైన ఓటర్ల కోసం మున్సిపాలిటీ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు కమిషనర్ పూర్ణచందర్ తెలిపారు. 7, 8 తేదీల్లో ఉ.10 గంటల నుంచి సా. 5కు గంటల వరకు అవకాశం ఉందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం, అధికారుల పర్యవేక్షణలో నిర్వహించనున్నారు.

# సింగరేణిలో 'ప్లే డే' రద్దు ప్రతిపాదనపై వస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

### - సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్

నస్పూర్: గత నెల జనవరి 24, 25 తేదీల్లో జి. కిషన్ రెడ్డి, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి సింగరేణిలో సమీక్ష సమావేశం నిమిత్తం కొత్తగూడెంలో పర్యటించారు. సింగరేణిలో టెండర్ల ప్రక్రియలో జరుగుతున్న అనేక అవకతవకలపై వచ్చిన కథనాలు, అలాగే సింగరేణికి రావలసిన వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించకపోవడం వల్ల సంస్థ తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుండటం, దీనివల్ల కార్మికుల భవిష్యత్తు అనిశ్చితంగా మారడం వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించేందుకు కేంద్ర మంత్రి ఈ పర్యటన చేపట్టారు. కార్మికుల్లో సింగరేణి భవిష్యత్తుపై విశ్వాసాన్ని పెంపొందిస్తూ, సంస్థ మనుగడకు, అభివృద్ధికి అవసరమైన పలు కీలక సూచనలు చేశారు. అయితే ప్లే డేలను తగ్గించాలన్నా ఆర్టీసీ--రైల్వే తరహాలో రొటేషన్ విధానంలో పనిచేస్తే ఆర్థిక భారం తగ్గుతుందని వారు ఎక్కడా ప్రస్తావించలేదని స్పష్టంగా తెలియజేస్తున్నాము. అవగాహనలేని విధంగా, అనాలోచితంగా, ప్లే డే రద్దు ప్రతిపాదన' అంటూ ప్రచారాన్ని చేయడం విచారకరం. ఈ తప్పుడు వార్తలను సింగరేణి కోల్ మైన్స్ కార్మిక




సంఘ్ ఏబికెఎంఎస్ - బిఎంఎస్ తీవ్రంగా ఖండిస్తోంది. మంత్రి పర్యటనలో భాగంగా పద్మావతి ఖని ని సందర్శించగా, సుమారు 300 మందికి పైగా కార్మికులు ప్లే డే అలవెన్సులతో విధులు నిర్వహించిన విషయం కార్మికులు గమనించగలరని ఇది ప్లే డే రద్దు అనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని నిరూపిస్తుంది. మంత్రి సింగరేణికి రావలసిన సుమారు రూ. 51 వేల కోట్ల బకాయిలను (ప్రధానంగా ట్రాన్స్కో, జెన్కో వంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నుండి) వెంటనే వసూలు చేస్తే, సింగరేణి ఆర్థికంగా బలోపేతం అవుతుందని సూచించారు. అదేవిధంగా, సింగరేణికి శాశ్వత సీ అండ్ ఎండి నియామకం, నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి, కార్మికుల సంక్షేమం కోసం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వంటి వైద్య సౌకర్యాలు, రాజకీయ ఒత్తిళ్లకు లోబడి అధికారులు పనిచేయకూడదని, టెండర్లలో పారదర్శకత పాటించాలని, కార్మికులు, కార్మిక సంఘాలు, అధికారులు, డైరెక్టర్లు అందరూ ఒక కుటుంబంలా కలిసి సింగరేణి భవిష్యత్తు కోసం ఐక్యంగా పనిచేయాలి అని స్పష్టంగా సూచించారు. అంతేగాని ప్లే డేలను తగ్గించాలి లేదా రద్దు చేయాలి అనే అంశాన్ని మంత్రి ఎక్కడా ప్రస్తావించలేదని మరోసారి స్పష్టంగా తెలియజేస్తూ, ఈ అబద్ధపు వార్తలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము.

నాతాడి శ్రీధర్ రెడ్డి ఏరియా వైస్ ప్రెసిడెంట్ అధ్యక్షతన శ్రీరాంపూర్ ఏరియా కార్యాలయం నందు జరిగిన ఈ సమావేశంలో రాగం రాజేందర్ సెక్రటరీ, రాజారామ్ కిరణ్ కుమార్ జాయింట్ సెక్రటరీ, బోయిన మల్లయ్య జాయింట్ సెక్రటరీ, జల్లా తిరుపతి ఆర్గనైజింగ్ సెక్రెటరీ, బుర్ర అరుణ్ గౌడ్, గొనె రామకృష్ణ, కొమ్ము బాపు, కుమ్మరి చంద్రశేఖర్, టి. కిరణ్ కుమార్, పబ్బతి మల్లేష్, తీర్థలా సదానందం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థులను ఆశీర్వదించండి:క్రాంతి కిరణ్

చిట్యాల ఫిబ్రవరి 06(విజన్ ఆంధ్ర); అభివృద్ధి అంటే బిజెపి బిజెపి అంటే అభివృద్ధి అని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కిరణ్ అన్నారు. చిట్యాల మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పట్టణ పార్టీ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు బిజెపి అభ్యర్థుల తరఫున పలు వార్డుల అభ్యర్థులు రుద్రవరం లింగస్వామి,గంజి గోవర్ధన్,నాగరాజు,సుంచు శ్రీలత శ్రీను, కూరెళ్ళ శ్రీను తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎస్సీలకు అధిపతి ఉందని అందులో భాగంగా చిట్యాల పట్టణ కేంద్రంలోని పోటీ చేస్తున్న 11 మంది అభ్యర్థులలో ఆరెస్సీలకు అవకాశం ఇచ్చిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది భారతీయ జనతా పార్టీ అని అన్నారు.బిజెపి కి ఒకసారి అవకాశం ఇస్తే పట్టణాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు.బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నకిరేకంటి మొగులయ్య బండారపు లింగస్వామి వనం అంజయ్య మాస శ్రీనివాస్ పప్పు వెంకన్న కంబాలపల్లి సతీష్ చినేని జానీ, జర రామకృష్ణ పల్స శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గడ్డపోతారం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయం: శంభీపూర్ కృష్ణ

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 6(విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల్లో గడ్డపోతారం మున్సిపాలిటీలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) జెండా ఎగరవేయడం ఖాయమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ కృష్ణ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి బీఆర్ఎస్ పార్టీకి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పటాన్‌చెరు నియోజకవర్గం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజిపల్లి 5, 6వ వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు గద్దె సుష్మ గణేశ్, గండి స్వప్న లకు మద్దతుగా శంభీపూర్ కృష్ణ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ ప్రచారం శుక్రవారం ఉదయం 6:30 గంటల నుంచి 9:30 గంటల వరకు కొనసాగింది.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. గడ్డపోతారం మున్సిపాలిటీ ఎన్నికల్లో



బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఇన్‌చార్జులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తులు చేపట్టిన సర్పంచ్ శైలజ శ్రీనివాసరెడ్డి

మల్దకల్,ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర); జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం నుండి వేకల సోంపల్లి, కాకులారం,బురెడ్డి పల్లి గ్రామల శివారు వరకు వెళ్లే మెయిన్ రోడ్ గుంతలు ఏర్పడి గత సంవత్సరాల నుంచి ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని బిజ్వారం గ్రామ సర్పంచ్ శైలజ శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహాయ సహకారాలతో శుక్రవారం మట్టితో గుంతలను పూడ్చి మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రోడ్డు వల్ల ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతుండడంతో తత్కాలికంగా మరమ్మతు చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి బసిరెడ్డి, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శివ ఎంటర్ప్రైసెస్ ప్రారంభం

### రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన బీజేపీ జిల్లా కార్యదర్శి భరత్ సింహా రెడ్డి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి (విజయం ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యలక్ష్మి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శివ ఎంటర్ప్రైసెస్ ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. అవదూత గౌరవ్, అవదూత గోపాల్ లు ప్రారంభించిన ఈ సంస్థకు ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి రిబ్బన్ కట్ చేసి సంస్థను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భరత్ సింహ రెడ్డి మాట్లాడుతూ, యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాపారాలు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచడమే కాకుండా ఆర్థిక అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. శ్రీ శివ ఎంటర్ప్రైసెస్ నాణ్యమైన సేవలతో ప్రజల విశ్వాసాన్ని సంపాదించి




విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, కాలనీ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొని నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## రమేష్ యాదవ్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

కొల్లాపూర్ ఫిబ్రవరి 6 :(విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు తిరిగి చూస్తున్నారు అని ఇంటెలిజెంట్ వర్గాలు, రాజకీయ చర్చలు సూచిస్తున్నాయి అని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం అన్నారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీలో కొత్త చేరికలతో ప్రజల సానుభూతి కనిపిస్తున్నాయి అని, కెసిఆర్ అమలు చేసిన ఎన్నో పథకాలు ప్రజలకు దగ్గరయ్యాయి. ప్రస్తుత పరిస్థితిలో బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికలకు బస్తీ బాట వ్యూహంతో సిద్ధమై జోరుగా ప్రచారం చేస్తుందని కొల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారని ఒకసారి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసిన పాపానికి ప్రజలు ఎంతో నరకయాతన పడుతున్నారని.మరొకసారి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి మోసపోయే స్థితిలో రాష్ట్ర ప్రజలు, కొల్లాపూర్ పట్టణ ప్రజలు ఇక లేరని, మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లను బ్రహ్మరథంతో గెలిపించడానికి ప్రజలు ముందుకు వస్తున్నారని ఆయన అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికల్లో అత్యధిక వార్డులు గెలుపొందుతామని,
కెసిఆర్,కేటీఆర్ నేతృత్వంలో పార్టీ వ్యూహరచనలు ముమ్మరంగా సాగుతున్నాయని. ప్రధాన వ్యూహాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు 100 రోజులలో ఇచ్చిన 6 గ్యారెంటీల హామీలు అమలు కాకపోవడాని హైలెట్ చేసి ప్రచారం చేస్తున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీకి స్థానిక పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు కంటే పార్టీ కారు గుర్తుపై జరుగుతున్న ఎన్నికల్లో అత్యధిక వార్డులు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే గెలుపొందుతారని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ కార్పొరేషన్ల వారి ఇన్చార్జిల నియమించి క్షేత్ర సాయి పనులను వేగవంతం చేశామన్నారు. ఇక బస్తి బాట వ్యూహం పేదల బస్తి ప్రజల వైపు ప్రత్యేక దృష్టి పెట్టి బస్తీబాట కార్యక్రమాలను ప్రారంభించామన్నారు. గ్రామీణ బలాన్ని పట్టణాల్లోకి తీసుకురావడం కొత్త చేరికలతో పాటు స్థానిక నేతలను బలోపేతం చేయడం ప్రధాన భాగంగా బిఆర్ఎస్ పార్టీ నిర్ణయాలు తీసుకుంది అని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి వివరించారు.



లిపేరుకే రాజీవ యువ వికాసం దరఖాస్తులు??లి లిదరఖాస్తులను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వంలి

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతి యువకులు ప్రజా ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన రాజీవ యువ వికాసంలో కార్పొరేషన్ సబ్సిడీ లోన్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో యువత దరఖాస్తు చేసుకుంటే నేటి వరకు పేపర్ పై లోన్లు సెలెక్ట్ అయినట్లు పేర్లు రాశారే తప్ప ఏ ఒక్కరికి సబ్సిడీ లోన్లను మంజూరు చేయలేకపోయారని, జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వానికి తమ ఓట్ల ద్వారా తగిన గుణపాఠం చెప్తామని కొల్లాపూర్ పట్టణ ప్రజలు అంటున్నారని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు.

వృద్ధులకు వితంతువులకు ఇస్తామన్న 4000 రూపాయల పెన్షన్ మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వృద్ధులకు, వితంతువులకు వస్తున్న 2000 రూపాయల పెన్షన్ను పెంచి 4,000 రూపాయల వరకు ఇస్తామని ఇవ్వనందుకు రాష్ట్ర ప్రజలు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వెయ్యాలనా అని వృద్ధులు వితంతువులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.వికలాంగులకు పెంచి ఇస్తామని చెప్పిన 6000 పెన్షన్ నేటికీ అమలు కాలేదు అని,ఇలా పూటకు రోజుకు ఒక మాయ మాటలు చెబుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఓట్లు అడిగే నైతిక స్థితి లేదని, మళ్ళీ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓట్లు వేసి బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లను గెలిపించబోతున్నారని బీరం హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు.

ఇలా చెప్పుకుంటూ పోతే కేసిఆర్ ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేశాడని, కాంగ్రెస్ ప్రభుత్వం పెళ్లయిన ఆడపడుచుకు 1 తులం బంగారాన్ని ఇస్తానని ఇవ్వనందుకు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓట్లు వెయ్యాలనా అని , కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన పథకాలను ఏ ఒక్కటి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోగా, రోజుకొక మాయ మాటలు చెబుతూ తన ఉనికిని కాపాడుకోవడానికి అదిగో ఈ పథకం ఇదిగో ఆ పథకం అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప తెలంగాణ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఒక మార్గాన్ని ఎంచుకోవడంలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.
కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం రైతు కూలీలకు 12000 వేల రూపాయలను ఎవరికైనా ఇచ్చారా? ఎందుకు ఇవ్వలేకపోతున్నారు. అని రైతులు స్థానికులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.
-ఇస్తామన్న నిరుద్యోగ భృతి 3000లు ఏమైంది?
నిరుద్యోగ భృతి కింద తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ యువతకు నెలకు 3000 రూపాయలను ఇస్తానన్నారు నేటి వరకు ఏ ఒక్కరికి ఇవ్వలేకపోయారు అని బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రభుత్వానికి గుర్తు చేశారు. మీరు ఇచ్చింది కేవలం రెండే రెండు అది మహిళలకు ఫ్రీ బస్ , ఫ్రీ కరెంటు, ఇవి తప్ప 6 గ్యారెంటీలు పూర్తిస్థాయిలో 100రోజుల్లో అమలు చేయలేకపోయారు .అలాగే 6 గ్యారెంటీలను
420 హామీలను 100 రోజుల్లో అమలు చేస్తామని ఎన్నికల ముందు ఎన్నెన్నో మోసపూరితమైన మాటలను చెప్పి ప్రజలను నమ్మమలికి ఓట్లు వేయించుకున్నారు. తీరా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మా సమస్యలు నెరవేరుతాయని తమ ఓట్ల ద్వారా ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే ప్రజలను ప్రజల సమస్యలను రైతుల సమస్యలను గాలికి వదిలేసి యదేచ్చగా ఇల్లీగల్ దందాలు అరాచకాలు చేస్తున్నారు. ఇక రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితుల్లో లేరని మళ్ళీ మున్సిపల్ ఎన్నికలలో కారు గుర్తు పై ఓట్లు వేసి బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించబోతున్నారని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు.

## వేములవాడ పట్టణంలో 04 వార్డు తోట రాజు,18 వార్డు కొండా రాజా శేఖర్‌లకు మద్దతుగా గడప

# గడపకు ఎన్నికల ప్రచారం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అది శ్రీనివాస్



వేములవాడ టౌన్ ఫిబ్రవరి 06 (విజన్ ఆంధ్ర) : వేములవాడ పట్టణంలోని 1 వార్డు నుండి 28వార్డు వరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి.. వేములవాడ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ కి ఇవ్వాలి..

గత పది సంవత్సరాలలో చేయని గాలికి వదిలేసిన పనులు మీ బిడ్డ నేడు చేస్తున్నాడు.గతంలో బీజేపీ బిఆర్ఎస్ కు ఇస్తే వారు వేములవాడ ను వెనకకి నెట్టారు.అభివృద్ధి కుంటు పడేలా చేశారు.వారు గెలిస్తే నిధులు ఎక్కడినుండి తెస్తారూ.. కేవలం ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే వారు వస్తారు.. గతంలో పది సంవత్సరాలు అధికారంలో ఉండి తిప్పపూర్ బ్రిడ్జి కూడా కట్టలేదు, రాజన్న గుడినీ అభివృద్ధి చేయలేదు.. బీజేపీ బిఆర్ఎస్ కు ఓటు వేస్తే మురుగు కాలువ లో వేసినట్లే.. బీజేపీ బిఆర్ఎస్ పార్టీల వలన మన ప్రాంతానికి ఏం లాభం లేదు..రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల ఊబిలోకి నెట్టారు.. నూతన రేషన్ కార్డులు ఉచిత సన్నం బియ్యం ఆరోగ్య శ్రీ పది లక్షల వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాం.. సన్నం బియ్యం కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే పంపిణీ చేస్తున్నాం.. మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి.

# చిట్యాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ సునామీ సృష్టిస్తుంది:ఎమ్మెల్యే వేముల వీరేశం

### -ప్రజల కోసం పనిచేసే బాధ్యత నాది కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత మీదిలి

### -మున్సిపాలిటీలో అన్ని వార్డులో గెలుస్తున్నాం

చిట్యాల ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర); ప్రజల కోసం పనిచేయడం నా బాధ్యత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించడం మీ బాధ్యత అని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. చిట్యాల మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం నాడు రెండవ వార్డ్ అభ్యర్థి జడల పూలమ్మ చిన్న మల్లయ్య యాదవ్ మూడో వార్డు అభ్యర్థి గాలి యాదమ్మ లింగయ్య నాలుగో అవార్డు అభ్యర్థి కోనేటి ఎల్లయ్య ఐదవ వార్డు అభ్యర్థి గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు ఆరో అవార్డు అభ్యర్థి జెర్రిపోతుల సత్యనారాయణ గౌడ్ లకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజల సహకారం అవసరమని తెలిపారు రాష్ట్ర ప్రజలకు మేలు చేసే ఎన్నో సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయి ప్రతి వార్డులో అవసరమైన చోట్ల సీసీ రోడ్ల నిర్మాణం అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ సునామీ తధ్యమని స్పష్టం చేశారు గత ప్రభుత్వం నిధులు విడుదల చేయక ప్రజలను మోసం చేసిందని తీవ్ర విమర్శలు చేశారు ప్రజా ప్రభుత్వంలో చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి 15 కోట్ల నిధులతో సిసి రోడ్లు మురుగు కాలువలు



త్రాగునీరు మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపడతామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చిట్యాల మున్సిపాలిటీలో 12కు 12 గెలిచి క్లీన్ స్వీప్ చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, కనకదుర్గ ఆలయ చైర్మన్ మారగోని అంజనేయులు,చిట్యాల,రామన్నపేట సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకన్న,కందిమల్ల గోపాల్ రెడ్డి,పాటి నర్సిరెడ్డి,వనమా వెంకటేశ్వర్లు,ఏనుగు రఘుమా రెడ్డి,పిశాటి భీష్మారెడ్డి,జనగాం రవీందర్,వడ్డేపల్లి లక్ష్మయ్య,కోనేటి కృష్ణ,ఏళ్ల చంద్రశేఖర్, చెరుకుపల్లి శ్రీశైలం,మెట్టు మనోహర్,సిపిఐ నాయకులు అక్బర్,షరీఫ్,సల్ల రాజు,కళ్లెం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# జోర్ధార్ గ కొనసాగిన శ్రీ నిమిషంభ ఆలయంలో పూజలు & అన్నదానం

బాల్కొండ విజన్ అంధ్ర (ఆర్.సి.) ఫిబ్రవరి 06 :-నిజామాబాదు జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ నిమిషంభ ఆలయంలో ఉదయం 9:00 అమ్మవారికి అభిషేకం తో పాటు,పూజలు,జోర్ధార్ గ కొనసాగాయని ఆలయ పూజారి బి. కృష్ణ రావు జోషి తిలిపారు.

“అలకొండ పురి రమ్య నగై:
నవబి రావృతా !
తత్రేషా తు మహాదేవి నిమిషాంబా ప్రతిష్ఠితా!!

( తొమ్మిది ఏతైనా నల్ల రాల్ల కొండల చేత చుట్టబడి ఉన్న అందమైన అల్లకుండ,వల్లకొండ, ఏబాల్కొండ అనే గ్రామంలో మహా శక్తి అయిన శ్రీ నిమిషంబ దేవత పూర్వములోనే ప్రతిష్టించ బడినది)మాఘా మాసం ఫిబ్రవరి నెల మొదటి శుక్రవారం టోకెన్ నం (72) తేదీ 06-02-2026 న వనపర్తి (మహబూబ్ నగర్) జిల్లా గ్రామం ఓ మండలం పెబ్బేరు కు చెందిన (నివాసం అత్తాపూర్ -హైదరా బాద్ ) బుధనోళ్ళ గోత్రానికి చెందిన కొంతశీ నరేందర్ రెడ్డి, సతీమణి కె,రాజ్య లక్ష్మి, కుమారుడు సాయిసాకేత్,
కోడలు సింధూర,అమ్మ భాగ్య మ్మ,కూతురు స్నేహ, అల్లుడు సందీప్,రెడ్డి, మను మడు శౌర్య, మనుమ రాలు శ్రియ, ప్రతి సంవత్సరశీ ఫిబ్రవరి నెలలో వివాహ సందర్భంగా ఈ ఆలయంలో అన్నదానం చేసారు.అలాగే గత 6 సంవత్సరాలనుండి ప్రతి ఏడాది ఫిబ్రవరి నెలలో ఇదే ఆలయంలో అన్నదానాన్ని నిర్వహించడం విశేషం.ఇది ఇలా ఉండగా ఇదే రోజున హైదరాబాద్ లో సమాచార హక్కు కమిషనర్ కార్యాలంలో మీటింగ్ ఉండటం తో ఈ రోజు అన్నదాన కార్యక్ర మాన్ని విజయవంతంగ ముగించిన ఆలయ సేవకులైన శ్రీమతి బి. లక్ష్మీబాయి (కీ, శే, ఈశ్వర్) శ్రీమతి బి.జయ చిత్ర, శ్రీమతి బి.రమాదేవి, బి.చిన్న గంగాధర్, బి. గోపి, చౌదరి బి.గంగాధర్,బి కమల్, సూత్రవే సంతోష్ కుమార్,డా, పవన్ కుమార్, హరే కృష్ణ మారుతీ,ముదుల్కర్ స్వరూప, నేత్రత్వంలో అన్నదా నాన్ని విజయవంతంగ నిర్వ హించి నందుకు పైన అమ్మవారి సేవకులైన వారందరికీ పేరు పేరున ఆలయ ముఖ్య సేవకులు బ్రహ్మరౌతు నర్సింగ్ రావు కృతజ్ఞతలు తెలిపారు.ఈ రోజు జరిగిన పూజ కార్యక్రమంలో నిజామాబాదు, ఆదిలాబాద్ నిర్మల్, వివిధ ప్రాంతాల భక్తులు మరియు మహిళా మణులు హాజరై అమ్మవారికి ఓడి బియాలు, పసుపు, కుంకు మలు సమ ర్పించుకున్నారు.

ఆ ఆదిశక్తీ అనుగ్రహంతో పై కుటుంబానికి ఆలయ సేవకులు కృతజ్ఞతలు తెలిపారు.ఇదీ ఇలా ఉండగా ఈ ఆలయం లో 2018 ఏప్రిల్ నుండి ప్రతి నెల మొదటి శుక్రవారం భక్తులచేత అన్నదానం నడవడం విశేషం,

**అన్న దానానికి ఖాళీలు**

2026, మార్చ్ నెల టోకెన్ నం (73)నుండి 2026 డిసెంబర్ నెల టోకెన్ నం (82) వరకు ప్రతి నెల మొదటి శుక్రవారాల్లో అన్నదానం చేయాలనుకునే కుటుంబాలు తమ కుటుంబ పేర్లు, గోత్రాలు మరియు కుటుంబ సమూహక గ్రూప్ ఫోటోలతో 9666759297 నంబర్‌కు ఫోన్ చేసి టోకెన్ నంబర్ పొందాలని ఆలయ సేవకులు బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు కోరారు. అన్నదానం మహాదానం,నిత్యం చేస్తే పుణ్యఫలం, అన్నం లేనివారికి, దానం చేయడం మానవ ధర్మం
ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం నిత్యం దేవుని సేవించడం ఒకటే అని ఆలయ సేవకులు బి. ఆర్. నర్సింగ్ రావుఈ సందర్భంగా భక్తులకు వివరించారు. నేడు కలియుగా ప్రభావంతో శక్తి స్వరూపమైన స్త్రీలు హిందూ సంప్రదాయాలతో కనపడటం లేదు,పూర్వం రోజుల్లో మన నారి మణులు నుదుటన గుండ్రటి ఆకారంలో కుంకుమ బొట్టు, కల్లకు కాటిక, తలలో పూలు, అంద మైన వాలు జడ, చేతులకు గాజులు,ఒళ్ళు నిండా చీర, జాకెట్,కాళ్లకు మట్టేలు, ఉండేదని,నేటి స్త్రీలు నుదుటిన కని... కనిపించని చిన్న టికిల్ బొట్టు, పెదవులకు లిప్టిక్,తల వెంట్రు కలు విరబూసిన వెంట్రుకలు, ఒళ్ళు కనిపించే విధంగా రెడీ మేడ్ వస్త్రాలను ధరించి ఆలయాల్లోకి వస్తే ఆలయంలోకి ప్రవేశం లేదని తేల్చి చెప్పారు.

**ఈ క్షేత్రానికి ఏలా చేరుకోవాలి**

నిజామాబాద్ జిల్లా బాల్కొండలో కొలువై ఉన్న శ్రీ నామిషంభ దేవి హైదరాబాద్ పట్టణానికి 200 కిలోమీటర్ దూరంలో హైదరా బాద్ ఇ- నాగపూర్ జాతీయ రహదారి పై బాల్కొండ ఉంది.అతి సమీ పంలో ఆసియ ఖండం లో నే వెడల్పు అయినా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ 8 కి.మీ. దూరంలో కలదు.పవిత్ర శక్తి పీఠాలలో ఉత్తమ మైన శక్తి స్వరూపిణి అయిన శ్రీ నిమిషంబ దేవి అమ్మ వారిని దర్శించుకుని జీవన ముక్తి పోదాలని అసిసద్దామా ....మరి.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి - సంక్షేమం సాధ్యపడుతుంది

### - చేయి చేయి కలుపుదాం - చేతి గుర్తుకు ఓటు వేద్దాం.

### - కేశంపేట మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి.

### లినాలుగవ వార్డులో కాంగ్రెస్ విశృత ప్రచారంలి

### - ప్రచారంలో పాల్గొన్న కేశంపేట మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి

నందిగామ: ఫిబ్రవరి 06 (విజన్ ఆంధ్ర న్యూస్) : కాంగ్రెస్ తోనే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం సాధ్యపడుతుందని,షాద్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని కేశంపేట మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి ఓటర్లను కోరారు.షాద్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశానుసారం శుక్రవారం కేశంపేట మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి షాద్ నగర్ పట్టణంలోని 2వ వార్డు అభ్యర్థి బచ్చుల నరేష్,18వ వార్డు అభ్యర్థి జమాల్ పూర్ సంతోషి భాయీ లకు చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని గెలుపే లక్ష్యంగా జోరుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వార్డు వ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు.వార్డులోని వివిధ కాలనీల్లో పర్యటించి ప్రజలతో మమేకమై ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని, ప్రజల విశ్వాసమే తమకు అసలైన బలమని వారు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా పరిష్కారాలు చూపుతామని పేర్కొన్నారు.ఈ ఇంటింటి ప్రచారంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయమ్మ,మహిళా కాంగ్రెస్ నాయకురాలు రజిత,మాజీ సర్పంచ్ శివయ్య,మరియు కాలనీవాసులు,స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలతో పాటు కాలనీ మహిళలు,యువత,పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.



# నర్సాపూర్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు

## -జిల్లా అదనపు ఎస్పీ శ్రీ మహేందర్

నర్సాపూర్ 6 ఫిబ్రవరి (విజన్ఆంధ్ర) నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో శుక్రవారం నాడు మున్సిపాలిటీ పోలింగ్ కేంద్రాలను అదరపు జిల్లా ఎస్పీ మహేందర్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలుర పాఠశాల, ప్రాథమిక పాఠశాల శివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలతో పాటు, బీవీఆర్ఐటీ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ మరియు కౌంటింగ్ కేంద్రాలను సందర్శించారు. అక్కడ చేపట్టిన మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా, పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా ఈ పరిశీలన చేపట్టినట్లు అదనపు ఎస్పీ తెలిపారు. పోలింగ్ రోజున ఓటర్లు ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల భద్రతా ఏర్పాట్లపై నర్సాపూర్ సీఐ శ్రీ జాన్ రెడ్డి గారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది సమన్వయంతో అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, గుంపులుగా చేరడం, అనుమానాస్పద కదలికలు జరగకుండా నిరంతర నిఘా కొనసాగించాలని తెలిపారు. డబ్బు, మద్యం, బహుమతుల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయడం చట్టవిరుద్ధమని హెచ్చరిస్తూ, అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే నర్సాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టి చెక్‌పోస్ట్‌ను పరిశీలించి, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు.

# క్యాతనపల్లి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి వివేక్



మందమర్రి,ఫిబ్రవరి 06(విజన్ ఆంధ్ర) : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీలో శుక్రవారం కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. స్థానిక 3,19,17,20 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. స్థానిక ప్రజలతో మాట్లాడి, మున్సిపాలిటీ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, సంక్షేమ పథకాల సమర్థ అమలుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పరెడ్డిగూడెంలో సంఘమిత్ర భవన నిర్మాణానికి అంకురార్పణ

## ముగ్గు పోసి పనులు ప్రారంభించిన నేతలు

గరిడేపల్లి ఫిబ్రవరి 7 విజన్ ఆంధ్ర : గరిడేపల్లి మండల పరిధిలోని పరెడ్డిగూడెం గ్రామ అభివృద్ధిలో మరో కీలక అడుగు పడింది. పరెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం మంజూరు చేసిన సంఘమిత్ర భవన నిర్మాణానికి శుక్రవారం శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రూపొందించిన ప్లాన్ మేరకు, భవన నిర్మాణ స్థలంలో నాయకులు, అధికారులు కలిసి సంప్రదాయబద్ధంగా ముగ్గు పోసి పనులను ప్రారంభించారు.

కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు:

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, గ్రామ సర్పంచ్ కేతేపల్లి నరసయ్య, మరియు ఉప సర్పంచ్ మేకల మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

అభివృద్ధిపై నేతల ఉత్సాహం:

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామంలో మహిళా సమాఖ్య కార్యకలాపాలకు ఈ భవనం ఒక వేదికగా నిలుస్తుందని ఆకాంక్షించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా, నాణ్యతతో కూడిన నిర్మాణాన్ని నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కేవలం ప్రజా ప్రతినిధులే కాకుండా:

– వార్డు సభ్యులు –సంఘ బంధ సభ్యులు ( ఈ ఓ )

– గ్రామ పెద్దలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ముందడుగు వేయడం విశేషం. ఈ భవనం పూర్తయితే స్థానిక మహిళా సంఘాలకు తమ సమావేశాలు నిర్వహించుకోవడానికి సులువుగా ఉంటుంది అన్నారు

# రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



అలంపూర్ ఫిబ్రవరి 06(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణం లో 18 వార్డులో బిఆర్ఎస్ కార్యకర్తలు 20 మందివాల్మీకి సోదరులు బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. వారిని కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ఉచిత ఫౌండేషన్ కోర్సు శిక్షణ దరఖాస్తుల గడువు పొడిగింపు

## జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నుషిత, స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్

గద్వాల ఫిబ్రవరి 06(విజన్ ఆంధ్ర) : మహబూబ్ నగర్ ఎస్సీ స్టడీ సర్కిల్ లో స్టేట్ సర్వీసెస్, బ్యాంకింగ్, ఎస్ఎస్ సి, ఆర్ ఆర్ బి ఉద్యోగాలలో ప్రతిభ చాటేందుకు ఇచ్చే ఐదు నెలల ఉచిత ఫౌండేషన్ కోర్సు శిక్షణకు అర్హులైన నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు గడువును ఈ నెల 22 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నుషిత, స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గ్రాడ్యుయేట్స్ అభ్యర్థులు్ ఠర్బుఐఋబు్ఱశ్ర్వ.ఔశ్ఱఅ వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి మార్చి 1వ తేదీన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. పరీక్షల్లో ప్రతిభ చాటి ఎంపికైన వారికి 5 నెలల పాటు ఉచిత హాస్టల్ వసతి, భోజన వసతి, స్టడీ మెటీరియల్ తో పాటు ఉచిత శిక్షణ ఉంటుందని తెలిపారు. వివరాలకు 8977340006 నంబర్ సంప్రదించాలని కోరారు.

# 108 అంబులెన్స్‌కు ఆర్టీసీ బస్సుకు దారి ఇవ్వని రోడ్డుపై ఆగిన వాహనాలు




-ఒకవైపు యాక్సిడెంట్ అయిన మనిషినీ ఆసుపత్రికి చేర్చడానికి సైరన్ తో వస్తున్న అంబులెన్స్ కు దారిని ఇవ్వని వాహనాలు

- రోడ్లపై చల్లచదులుగా ఆపుతున్న వాహనాలపై నిఘా కరువు?

-ప్రధాన మెయిన్ రోడ్డుపై ఆపుతున్న వాహనాలకు పోలీసులు చాలాన్లు వేస్తే తప్ప మార్పు రాదంటున్న స్థానికులు

కొల్లాపూర్ ఫిబ్రవరి 6 : (విజన్ ఆంధ్ర) రోజురోజుకు సమాజంలో ఉన్న కొందరు వ్యక్తుల్లో మానవత్వం అనేది మంట కలిసి పోతుంది. ప్రజలకు అత్యవసర సేవలను అందిస్తున్న108 అంబులెన్స్ కు ఆర్టీసీ బస్సు దారి ఇవ్వాల్సిన వాహనాదారులు సైరన్ తో వస్తున్న అంబులెన్స్ కు దారిని ఇవ్వాలన్న సంగతిని మరిచి మెయిన్ రోడ్డు పైనే వాహనాలను నిలిపి తమ పనిని చూసుకుంటున్నారు. ఇలాంటి సంఘటన నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి పట్టణ కేంద్రంలో శుక్రవారం రోడ్డుపై వస్తున్న అంబులెన్స్ కు ఆర్టిసి బస్సు కు కొందరు వాహనాదారులు దారినివ్వలేదు. దారి లేకపోవడంతో కొంత సమయం ఆర్టిసి బస్సు 108 అంబులెన్స్ రోడ్డుపైనే నిలిచిపోయాయి. గమనించిన స్థానికులు అంబులెన్స్ కు దారిని ఇవ్వాలని వాహనాదారులకు చెప్పారు. అంబులెన్స్ లో పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామ శివారులో శుక్రవారం చిన్నపాటి యాక్సిడెంట్ అయి ఒక వ్యక్తి తలకు తీవ్రమైన గాయాలు కావడంతో పక్కనే ఉన్నరైతులు అంబులెన్స్ కు సమాచారం ఇచ్చి అతని అంబులెన్స్లో ఆసుపత్రికి తరలించడానికి పంపించారు. గాయపడిన వ్యక్తిని అంబులెన్స్ లో తీసుకొని వస్తున్న 108 అంబులెన్స్ సిబ్బందికి పెంట్లవెల్లి ప్రధాన మెయిన్ రోడ్డుపై వాహనాలు అడ్డు ఉండడంతో అంబులెన్స్ ముందు ఆర్టీసీ బస్సుకు అంబులెన్స్ కు కొద్ది సమయం దారినివ్వలేదు, ఒకవైపు గాయపడిన వ్యక్తికి తీవ్ర రక్తస్రావంతో అంబులెన్స్ లో గుణపానాలతో కొట్టుమిట్టాడుతుంటే కనీసం మానవత్వం అనేది మరిచి రోడ్డుపైనే అడ్డదిడ్డంగా వాహనాల నిలిపి దారినివ్వాలి అన్న సంగతిని మరిచారు. ఇలా రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలను ఆపుతున్న వ్యక్తులపై పోలీసుల నిఘా కరువైందా?? లేదా పోలీసులు చెప్పిన యధావిధిగా అలాగే వాహనాలను రోడ్డుపై ఆపుతున్నారా అని స్థానికులలో చర్చలు మొదలయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ , ఇటీవల పోలీసులు రోడ్డు భద్రత నియమాలను పాటించని కొన్ని కార్యక్రమాలు చేసిన, కొందరు వాహనా దారుల్లో ఎలాంటి మార్పు రాకపోవడం విడ్డూరంగా ఉందని వాళ్ళ అన్నారు. ఇక పోలీసులు ఉన్నతాధికారులు వాహనాదారులపై చర్యలు తీసుకోవాలని, రోడ్డుపై అడ్డదిడ్డంగా ఆపుతున్న వాహనాలకు చాలాన్లు వెయ్యాలని పోలీస్ లను ప్రజలు కోరారు.

## ఈనెల 11న ఎన్నికల దృష్ట్యా సెలవు ప్రకటించిన ఎన్నికల అధికారి హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి 06 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర) 2 వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలోఓటుహక్కునువినియోగించుకునేందుకు ఎన్నికలు నిర్వహించనున్న మున్సిపాలిటీల ప్రాంతాల్లో ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల పోలింగ్ రోజు ఈ నెల 11 వ తేదీ నాడు సెలవులను ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి తెలిపారు ఈనెల 11వ తేదీన ఎన్నికలు జరుగనున్న జిల్లాలోని హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల మరియు గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీల పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు పబ్లిక్ హాలిడే ను అమలు చేయడం జరుగుతుందని మరియు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, పరిశ్రమలు, వ్యాపార సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా వేతనంతో కూడిన సెలవు మంజూరు చేసేలా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. లాల్ అలాగే ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్న అన్ని భవనాలు/ సంస్థలకు 10వ తేదీన కూడా సెలవును ప్రకటించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపుకోసంవినియోగించే ప్రభుత్వకార్యాలయాలు, విద్యాసంస్థలు, భవనాలకు ఓట్లలెక్కింపుకు ముందురోజుగురువారం12.02.2026 నాడు మరియు ఓట్ల లెక్కింపు 13-02-2026 శుక్రవారం నాడు మొత్తం 2 రోజులు లోకల్హాలిడేవర్తింపజేయబడుతుందని అన్నారు. జిల్లాలో ఎన్నికలు జరగనున్న4మున్సిపాలిటీలలో ఓటు హక్కును కలిగి ఉండి జిల్లాలోని ఇతర ప్రాంతాలలో గల ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాలలో, సంస్థలలో విధులు నిర్వహిస్తున్న వారు కూడా ఓటు హక్కును వినియోగించు కునేందుకు వారికి కూడా సెలవు వర్తిస్తదని తెలిపారు. నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్ 1981 ప్రకారం ఎన్నికలు జరగనున్న జిల్లాలోని4మున్సిపాలిటీల పరిధిలో గల బ్యాంకులకు కూడా సెలవు వర్తిస్తదని తెలిపారు. ఎన్నికలను సజావుగానిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవడంజరుగుతుందని, ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ తప్పకుండా తమతమఓటు హక్కును సద్వినియోగంచేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## చేర్యాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రచారం జోరు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర జనవరి 5 : సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోనిచేర్యాల టౌన్ లో 11 12 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిపించాలని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగి తమ ప్రచారాన్ని కొనసాగించారు ఈసారి చేర్యాల మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ జెండా ఎగరడం పక్కా వారన్నారు మున్సిపల్ ఎలక్షన్లో కాంగ్రెస్కు బ్రహ్మరథం పడుతున్నారని ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది సిద్దిపేట మహిళ పట్టణ అధ్యక్షురాలు లక్ష్మి తో పాటుగా కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారుప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వాదం ఇస్తున్నారు

# గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

### అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



అచ్చంపేట ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర) : గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు శుక్రవారం అచ్చంపేట మండలంలోని పలకపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మాణం చేసే మహిళా సమాఖ్య భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలకపల్లి గ్రామంలో ఉపాధి హామీ ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న నూతన గ్రామ మహిళ సమాఖ్య భవనాన్ని పూర్తి నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు మహిళలు స్వయం ఉపాధి గ్రూప్ల ద్వారా బలోపేతానికి ఈ భావ నిర్మాణం వేదికగాస్తుందన్నారు ఇందిరమ్మ స్ఫూర్తి తో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్థికంగా సామాజికంగా అండగా నిలుస్తుందని అన్నారు గ్రామీణ అభివృద్ధిలో మహిళల పాత్రను పెంచడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు మహిళా ఆర్థిక స్వలంబన కోసం ప్రభుత్వం ఎంతటి భారమైన భరిస్తుందన్నారు అదేవిధంగా మారుమూల గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు రైతాంగం మహిళలు బడుగు బలహీనవర్గాల ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అన్నారు అదేవిధంగా మహిళల సోయం ఉపాధి గ్రూపుల బలోపేతానికి ఇందులో భాగంగా మహిళలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వ లక్ష్యమన్నారు ఈ కార్యక్రమంలో పలకపల్లి గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి స్థానిక నాయకులు కార్యకర్తలు, ప్రజలు అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## చిట్యాల లో అభివృద్ధి చేయలేదని నిర్పిస్తే మా అభ్యర్థులను పోటీ నుండి తప్పిస్తా :చిరుమర్తి లింగయ్య

### -మేము చేసిన అభివృద్ధి మా అభ్యర్థులను గెలిపిస్తుంది

### -12 వార్డులు గెలవబోతున్నాం




చిట్యాల ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర); చిట్యాల మున్సిపాలిటీలో మేము పనులు చేయలేదని నిరూపిస్తే మా అభ్యర్థులందరినీ పోటీ నుండి తప్పిస్తా నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య. నగరికల్ నియోజకవర్గ పరిధిలోని చిట్యాల మున్సిపాలిటీలో 8వ వార్డు అభ్యర్థి కందాటి రమేష్ రెడ్డి 11 వ వార్డు అభ్యర్థి మారగొని తేజస్విని 12వ వార్డు అభ్యర్థి మెండే సుజాత సైదులు లకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు బ్రహ్మాండమైన మెజారిటీతో గెలవబోతున్నారని అన్నారు.బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ప్రజలు గ్రహించారు.మా అభ్యర్థులపై అసత్య ఆరోపణలు చేస్తున్న స్థానిక ఎమ్మెల్యేకు సవాల్ చేస్తున్న మేము చేసిన పనులు కనకదుర్గమ్మ సాక్షిగా ప్రజలతో రెఫరెండం తీసుకుందాం.అక్రమ కేసులకు బెదిరింపులకు ఎవరు భయపడరు. ప్రజలంతా గమనిస్తున్నారు మాట్లాడే ప్రతి మాటకు ప్రతి ఆరోపణకు మూల్యం చెల్లించక తప్పదు అని హెచ్చరించారు. నాడైనా నేడైనా రేపైనా ప్రజల పక్షాన ఉన్న ప్రజల కోసమే పని చేస్తా.గత 25 నెలల్లో చిట్యాల మున్సిపాలిటీకి స్థానిక ఎమ్మెల్యే ఏం చేశాడో శ్వేత పత్రం విడుదల చేసి ఎన్నికలకు రావాలని అన్నారు.నేను గత ఐదేళ్లలో ఏం చేశానో గల్లీ గల్లీకి తిరుగుతూ నేను చేసిన అభివృద్ధి చూపిస్తా.ప్రజల ఆశీర్వాదంతో చిట్యాల మున్సిపాలిటీలో పన్నెండు కు పన్నెండు సీట్లు గెలవబోతున్నామని అన్నారు.ఎన్నికల ఇన్చార్జ్ చాడా కిషన్ రెడ్డి, ఎంపీ మాజీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, కొలను వెంకటేష్, కొలను సతీష్,దుదిమెట్ల సత్తయ్య రుద్రారపు బిక్షపతి కన్నెబోయిన బలరాం బొల్లగ్గారి సైదులు జిట్టా శేఖర్, దుబ్బాక నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో అన్ని పార్టీలు నువ్వా నేనా

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 6 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పురపాలక పోరులో అధికార విపక్ష పార్టీలు నువ్వా నేనా అన్నట్లు పోటీపోడుతున్నాయి.గతములో ఎప్పుడు ఎన్నడూ లేనంతంగా అన్ని పార్టీలు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ పురపాలక సంఘ పరిధిలో 20వార్డులలో కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి సిపిఐ బిఎస్పి కొన్ని స్థానాల్లో జనసేన పోటీపడుతున్నాయి.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రము వచ్చాక గతములో జరిగిన రెండు సార్లు జరిగిన హుస్నాబాద్ పురపాలక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయగా ఈసారి జరిగే హుస్నాబాద్ పురపాలక ఎన్నికల్లో స్థానిక శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ పొన్నం ప్రభాకర్ మంత్రి పదవిలో ఉండడంతో ఎలాగైనా మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని గత నాలుగు రోజులుగా ప్రతి వార్డులో ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధి గురించి తెలుపుతూ పెద్ద ఎత్తున నువ్వా నేనా అన్నట్లు ప్రచారం నిర్వహిస్తున్నారు.ఇంకో వైపు మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ గతంలో రెండు సార్లు హుస్నాబాద్ పురపాలక సంఘంపై టిఆర్ఎస్ జెండా ఎగురవేయగా ఈసారి కూడా గట్టి పట్టుదలతో గతంలో తన హయాంలో చేసిన అభివృద్ధి పనుల గురించి తెలుపుతూ 20వార్డులలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్నారు.గత మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ రెండు కౌన్సిలర్లను గెలువగా మళ్ళీ ఈసారి ఎలాగైనా ఎక్కువ కౌన్సిలర్లను గెలువాలని గట్టి పట్టుదలతో బీజేపీ పోరాడుతుంది.సిపిఐ బీఎస్పీ జనసేన పార్టీలు పట్టు నిలుపుకునూటకు ప్రయత్నం చేస్తున్నాయి. మొత్తం 20 వార్డులలో రోజురోజుకు ఓటరునాడి అంతు చిక్కకుండా ఏమి తెలియకుండా ఓటర్లు మారుతున్నారు. కొన్ని వార్డుల్లో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు ఏ అవకాశాన్ని వదులుకోకుండా తీవ్ర ప్రయత్నాలు నిర్వహిస్తున్నాయి.ఏ అభ్యర్థి గెలిచిన ఐదు నుంచి పది ఓట్ల మెజార్టీ మాత్రం గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

### మంత్రి పొన్నంకి మాజీ ఎమ్మెల్యే వోడితలకి తీవ్ర పోటీ అన్నట్టుగా మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారం

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో గతంలో టిఆర్ఎస్ పార్టీ రెండుసార్లు టిఆర్ఎస్ హుస్నాబాద్ మున్సిపాలిటీ కైవసం చేసుకోగా ఈసారి ఈసారి అధికారంలో కాంగ్రెస్ ఉండటం స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ పొన్నం ప్రభాకర్ మంత్రిగా ఉండటంతో ఎలాగైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియచేస్తున్నారు. ఎలాగైనా హుస్నాబాద్ లో అత్యధికముగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగిరేవేయాలని నియోజకవర్గంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులను రంగంలోకి దింపి ప్రతి వార్డుకు ఇన్చార్జిలను నియమించి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి హుస్నాబాద్ కి చేసిన అభివృద్ధిపై జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

నాలుగు రోజులుగా కౌన్సిలర్ అభ్యర్థులకు కాకుండా ఎమ్మెల్యే ఎన్నికల్లాగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పోటాపోటీ ప్రచారం నిర్వహిస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీకి ఎలాగైనా ఎక్కువ అభ్యర్థులను గెలిపించుకోవాలని మున్సిపల్ చైర్మన్ దక్కించుకోవాలని గెలుపు అభ్యర్థులను మాత్రమే పోటీలో దించినారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల టిఆర్ఎస్ నాయకులు రంగంలోకి దించి ప్రతి వార్డుకు 20 మంది ఇన్చార్జిలను నియమించి గడపగడపకు ప్రచారం నిర్వహిస్తున్నారు.

# ఘనంగా శ్రీ అలువేలుమంగ సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణం



## - కేశంపేట శ్రీ దవళగిరి వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు మనందరిపై ఉండాలి

## - కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

నందిగామ:ఫిబ్రవరి 06(విజన్ ఆంధ్ర న్యూస్):కేశంపేట మండల కేంద్రంలోని శ్రీ దవలగిరి వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ అలవేలు మంగ సమేత వేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కల్యాణ మహోత్సవానికి కేశంపేట మండల మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు హాజరై స్వామి వారి ఆశిషులు పొంది,కేశంపేట శ్రీ దవళగిరి వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు మనందరిపై ఉండాలని వేడుకున్నారు.ఈ సందర్భంగా కేశంపేట సర్పంచ్ బొజ్జం సంతోష శ్రీశైలం, ఆలయ వేద పండితులు తాండ్ర విశాల దంపతులను ఆశీర్వచనాలు అందించి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, పవన్ కుమార్ రెడ్డి,పెద్ద ఎత్తున గ్రామస్తులు భక్తులు తదితరులు ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

# బడంపేట్ గ్రామంలో టమాటా పంటపై క్షేత్ర దినోత్సవం

నర్సాపూర్ 6ఫిబ్రవరి (విజన్ఆంధ్ర)నియోజకవర్గం లోని హత్నూర మండలం బడంపేట గ్రామములో శుక్రవారం నాడు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (౧=ఎఖ ) సంగారెడ్డి శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో టమాటా పంటపై క్షేత్ర దినోత్సవంజరిగింది.కార్యక్రమంలో రైతులు శాస్త్రవేత్తలతో మాట్లాడుతూ వారి సాగు అనుభవాలు పంచుకున్నారు. కార్యక్రమంలో ఉద్యానవన శాస్త్రవేత్త డా. ఏ .నిర్మల మాట్లాడుతూ టమాటలో ట్రెల్లిస్ విధానం వల్ల మొక్కకు మంచి గాలి, సూర్యరశ్మి తగిలి వ్యాధులు తగ్గుతాయి, తెగుళ్ల బెడద ఉండదు, పండ్లు నేలకు తగలకుండా శుభ్రంగా, నాణ్యతగా, ఎక్కువ బరువుతో పెరుగుతాయి, దిగుబడి గణనీయంగా పెరుగుతుంది, మొక్కకు మంచి ఆధారం లభించి, తోటలో స్థలం ఆదా అవుతుంది మరియు కోయడం సులభం అవుతుంది, ఫలితంగా అధిక లాభాలు వస్తాయి ,ఈ విధానం వల్ల రైతు బుచ్చిరెడ్డి తనకు లాభం వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మరియు కోఆర్డినేటర్ డా.కే అరుణ మరియు ఉద్యానవన శాఖ అధికారి సమత , హత్నూర క్లస్టర్ వ్యవసాయం విస్తరణ అధికారి ౧.రమేష్ మరియు ౧=ఎఖ యంగ్ ప్రొఫెషనల్ -1 ఎస్ . శ్రీకాంత్ , వ్యవసాయ విద్యార్థులు మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బోరుపట్ల కల్లు దుకాణాన్ని ధ్వంసంవల్ల

## -మా కుటుంబం ఆస్పత్రి పాలు



నర్సాపూర్ 6 ఫిబ్రవరి (విజన్ఆంధ్ర) నియోజకవర్గంలోని హత్నూర మండల్ బోరపట్ల గ్రామంలో గీత కార్మిక శాఖ సహకార సంఘం సొసైటీ ఉపాధ్యక్షులు గ్రామస్తులు ఒప్పందం ప్రకారం కల్లు దుకాణం కొనసాగుతుండగా శనివారం నాడు బోరపట్లకూ సొసైటీ సభ్యులు ఎక్సైజ్ వారికి తప్పుడు ప్రచారం చేసినందుకు కల్లు దుకాణాన్ని ధ్వంసం చేశారు.గౌడ సంఘం ఉపాధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ ఈ కళ్ళు దుఃణం ధ్వంసం వల్ల మా కుటుంబ సభ్యులు స్టోక్ వచ్చి హాస్పటల్లో అడ్మిట్ చేయడం జరిగింది.ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వాళ్లు మా కుటుంబ సభ్యులపై కక్ష సాధింపు చర్య కింద తీవ్ర ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మా కుటుంబంలో ఎవరికీ ఏమన్నా అయినచో సొసైటీ వాళ్లది ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వాళ్లదే బాధ్యతని ఆవేదన వ్యక్తం చేశాడు.

# విజన్ పాఠశాల విద్యార్థుల కు వ్యవసాయ క్షేత్ర సందర్శన

## -క్షేత్రం కర్షకుడు మహేష్ కు ఘన సన్మానం

## -జై కిసాన్ నినాదాలతో నినదించిన విద్యార్థులు

వెంకటాపురం ఫిబ్రవరి 06 (విజన్ ఆంధ్ర) : మండలం కేంద్రము లోని విజన్ పాఠశాల విద్యార్థులకు వ్యవసాయ క్షేత్ర విద్యా సందర్శించన వినూత్న కార్యక్రమం కు శుక్రవారం శ్రీకారం చుట్టింది. పాఠశాల కరస్పాండెంట్ బహుబలేంద్రుని వెంకట రామారావు ఆధ్వర్యంలో సమీపంలోని మొక్కజొన్న వ్యవసాయ క్షేత్రానికి విద్యార్థులనుతీసుకెళ్లారు. మొక్కజొన్న పంట నిర్మాణం, పంట సాగు విధానం, కర్షకులు,వ్యవసాయ కూలీలు పడే కష్టం గురించి ప్రత్యక్షంగా చూపించి వివరించారు. ఆహార ధాన్యాల విలువ, కర్షకుల ప్రాముఖ్యత, వ్యవసాయ రంగం మన జీవితానికి ఎంత ముఖ్యమో విద్యార్థులకు స్పష్టంగా అర్థం అయ్యే రీతిలో అవగాహన కల్పించారు.అనేక మంది విద్యార్థుల తల్లిదండ్రులు వ్యవసాయ రంగానికి చెందినవారేనని గుర్తుచేస్తూ, వారి శ్రమ కుగౌరవం ఇవ్వడం, ఆహారాన్ని వృథా చేయకూడదనే భావనను విద్యార్థులలో నాటే ప్రయత్నం చేశారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం పాఠ్యాంశాలతో పాటు ప్రాయోగిక విద్యాకు ప్రాధాన్యం ఇవ్వాలి అని భోధన ఉపాధ్యాయులు తెలిపారు.జై కిసాన్ నినాదాలతో నినదించిన విద్యార్థులు. ఆనంతరం కర్షకుడు కందుకూరి మహేష్ కు ఘన సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దమ రాణి, నాగమణి, శ్రీనివాస్ , నరేష్ పాల్గొన్నారు.

# మల్లన్న దేవుని ఆలయ నిర్మాణానికి వినతిపత్రం అందజేసిన మద్దులపల్లి సర్పంచి సరిత



మహాదేవపూర్ ఫిబ్రవరి 06 (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గోదావరి తీరాన వెలసిన మల్లన్న దేవుని ఆలయానికి నిధులు మంజూరు చేసి ఆలయ నిర్మాణం చేపట్టాలని మద్దులపల్లి సర్పంచి సరిత, ఉపసర్పంచి లచ్చిరెడ్డి తెలంగాణ రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యారుకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ సానుకూలంగా స్పందించి దేవాదాయశాఖ డిఈ రమేష్ కు ఆలయానికి సంబంధించిన వివరాలు చూడాలని ఆదేశించారు. సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచి సరిత తెలిపారు.

# శ్రీ ఉమా మహేశ్వరి కొండనాగుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శీతాకాల శిబిరాలు ఏర్పాటు

బల్మూర్ ( అచ్చంపేట ) ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర) విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండాలి. శీతాకాల ప్రత్యేక శిబిరం ప్రారంబోత్సవ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవి పరంగి అన్నారు

శుక్రవారం బల్మూరు మండలంలోని సీతారామపురం సీతారామపురం తోడలగడ్డ గ్రామాలలో శీతాకాల శిబిరాలు ఏర్పాటు చేశారు

శ్రీ ఉమా మహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొండనాగుల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1. 3 ఆద్వర్యంలో తేదీ 06.02.2026 నుండి 12.02.2026 వరకు వారం రోజులు సీతారాంపురం, తొడెల్లగడ్డ గ్రామాలలో నిర్వహించబడుతున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం తోడేళ్లగడ్డ ప్రాధమిక పాఠశాల లో ఘనంగా ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రవి పరంగి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు బి. జాన్‌బాబు , డా. ఆర్. వెంకటయ్య , పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక




సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని సూచించారు. శిబిరం ద్వారా పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, మూడనమ్మకాల నిర్మూలన, అక్షరాస్యత వంటి అంశాలపై గ్రామ ప్రజల్లో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమమంలో లో బాగంగా తోడేళ్లగడ్డ ప్రైమరీ స్కూల్ ఆవరణలో మొక్కలకు పాదులు చేసి నీరు పోయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ విష్ణు, కళాశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ముస్త్యాల 2వ వార్డ్ నీటి సమస్యతీరింది...



పెద్దపల్లి,గోదావరిఖని,ఫిబ్రవరి,5(మేడిగడ్డటీవీన్యూస్ ఛానల్ బ్యూరోఆఫ్ తెలంగాణ)బోరు మారింది...దాహం తీరింది..ముస్త్యాల గ్రామం మురిసింది..ప్రజాప్రతినిధుల చొరవపై ప్రశంసల వెల్లువ..ఆ ఊళ్లో బోరు చెడిపోయి...తాగునీటి కోసం గోస పడుతున్న జనం బాధ తీరింది.బాధ్యత గల ప్రజాప్రతినిధుల ప్రత్యేక చొరవతో గ్రామం మురిసింది. బోరు పని చేయడంతో ఇండ్లలో వాడకం నీటి సమస్య.దాహం తీరింది.పెద్దపల్లి జిల్లా,రామగిరి మండలం ముస్త్యాల గ్రామ సర్పంచి సుంకరి మహేశ్,ఉపసర్పంచి బాసినేని వినోద-సత్యనారాయణరావుల పనితీరుపై ప్రశంసల జల్లు కురిసింది.వివరాలు ఈ విధంగాఉన్నాయి...ముస్త్యాల గ్రామ పంచాయతీలోని రెండవ వార్డులో బెల్లంకొండ వారి ఇంటి ముందు ఉన్న నీటి బోరు మోటార్ స్టార్టర్ కాలిపోయి ఆ వార్డు ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడాల్సి వస్తోంది.ఇటీవల గ్రామస్థుల సహకారంతో మెజారిటీ విజయం సాధించిన సర్పంచ్,ఉపసర్పంచ్ ల దృష్టికి ఈ సమస్య వెళ్లింది.రెండవ వార్డులో ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతున్నారని తెలుసుకున్న ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించారు.ఆగమేఘాల మీద బుధవారం పాత మోటార్ ను తొలగించి అదే రోజు రాత్రి మోటార్ స్టార్టర్ తీసుకవచ్చి బిగించి పునరుద్ధరించారు.దీనితో బోరు పనిచేయడం ప్రారంభమైంది.తాగునీటి సమస్యను పరిష్కరించి గ్రామస్థుల దాహం తీర్చిన సర్పంచ్,ఉపసర్పంచ్ ల పనితీరు పట్ల సర్వత్రా హర్షంవ్యక్తమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడరు.తమను నమ్ముకొని ఓటు వేసిన ప్రజలకు వెన్నంటి ఉంటామనీ,గ్రామంలో ఎప్పుడు ఏ కష్టం వచ్చినా తాము ముందు నిలబడుతామనీ,ఏలాంటి సమస్యనైనా పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు.ఇది తమ కర్తవ్యమనీ,గ్రామస్థుల సహకారం ఎల్లవేళలా ఉండాలని కోరారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.

# నిజాంపేట్ సర్కిల్ పార్కుల అభివృద్ధికి తక్షణమే నిధులు కేటాయించాలి

## సీఎం ప్రజావాణిలో అకుల సతీష్ టీమ్ ఫిర్యాదు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర): నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రభుత్వ పార్కులు కబ్జాల నుంచి రక్షించబడినప్పటికీ, మౌలిక వసతుల లేమితో అభివృద్ధి కరవుగా మారుతున్నాయని అకుల సతీష్ టీమ్ తెలంగాణ ముఖ్యమంత్రి ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. నిజాంపేట్ సర్కిల్‌లోని వివిఆర్ పార్క్, కాకతీయ కాలనీ పార్క్, బృందావన్ కాలనీ పార్కులు గతంలో కబ్జాలకు గురవుతుండగా, హైడ్రా జోక్యంతో వాటిని రక్షించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే పార్కులు రక్షించబడిన తర్వాత కూడా ఫెన్సింగ్, వాకింగ్ ట్రాక్, స్ట్రీట్ లైటింగ్, పిల్లల ఆటస్థలాలు, పచ్చదనం వంటి కనీస మౌలిక వసతులు కల్పించడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఈ అంశంపై నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఫలితంగా ప్రజల వినియోగానికి ఉండాల్సిన పార్కులు అభివృద్ధి లేక నిరుపయోగంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ఇదే సమయంలో బాచుపల్లి పరిధిలోని మైరాన్ ఛ క్యాండర్ ప్రాంతాల్లోని ప్రభుత్వ స్థలాలపై సర్వే నిర్వహించినప్పటికీ, అక్కడ ఫెన్సింగ్ ఏర్పాటు చేయకపోవడంతో మళ్లీ కబ్జాల ప్రమాదం నెలకొని ఉందని ఫిర్యాదులో వివరించారు. తక్షణమే ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములను శాశ్వతంగా రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు అకుల సతీష్ టీమ్ సీఎం ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా, దాన్ని సంబంధిత శాఖలు, జిల్లా అధికారులకు పంపించినట్లు తెలిపారు. పార్కుల అభివృద్ధికి వెంటనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని, అలాగే ప్రభుత్వ భూముల రక్షణకు దీర్ఘకాలిక చర్యలు తీసుకోవాలని అకుల సతీష్ టీమ్ ప్రభుత్వాన్ని కోరింది.

# ప్రకృతి వ్యవసాయ సాగు క్షేత్రాన్ని సందర్శించిన కృషి సఖిల బృందం



నడిగూడెం ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర) : నడిగూడెం కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) గడ్డిపల్లి మరియు జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ (ఎన్ఎంఎన్ఎఫ్) ప్రాజెక్ట్ కింద కృషి సఖీలకు నిర్వహిస్తున్న ఐదు రోజుల ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమం నాలుగవ రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా కృషి సఖీల బృందం సిరిపురం గ్రామం, నడిగూడెం మండలంలో సమీకృత ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై క్షేత్ర సందర్శన చేసినట్లు కే.వి. కే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు డి.నరేష్ ఛ ఎ.కిరణ్ తెలిపారు.సిరిపురం గ్రామ రైతు వశీకర్ల శేషు కుమార్ స 1.5 ఎకరం లో సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయ, ఉద్యాన పంటలు, గొర్రెలు, నాటు కోళ్ల పెంపకం, గడ్డిజాతి పంటలు పండ్ల తోటలలో సమగ్ర ప్రకృతి వ్యవసాయ విధానాల ను పాటించి రైతులకు ఆదాయాన్ని పెంచే విధానాన్ని రైతులకు వివరించడం జరిగింది. తరువాత కే.వి.కే మృత్తిక శాస్త్రవేత్త డి . నరేష్ ఛ ఎ.కిరణ్ పాల్గొని, జీవామృతం, ఘన జీవామృతం, వేస్ట్ డీకంపోజర్ ఉవర్మి కంపోస్ట్, తయారుచేసుకొని వాడటం ద్వారా పెట్టుబడులు తగ్గించుకోని భూసార పెంచుకోవచ్చని ప్రాక్టికల్‌గా తయారు చేసి తెలియజేశారు. తరువాత ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వివిధ రకాల కషాయలు అగ్నిస్త్రం, దశపర్ణి కషాయలు, నీమాస్త్రం తయారీ చేసి వాటి ఎలా చీడపీడలని నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే.వి.కె శాస్త్రవేత్తలు డి.నరేష్, ఎ.కిరణ్ ఈ కార్యక్రమంలో డీపీడీ శ్రీమతి జి. నివేదిత, వ్యవసాయ అధికారులు కే.మల్లారెడ్డి, బి. భువనేశ్వరి, అభ్యుదయ సేంద్రియ రైతు వి. శేషు కుమార్ గారు, సిరి ఫౌండేషన్ చైర్మన్ ఎం.గోపయ్య, 30 మంది కృషి సఖీలు పాల్గొన్నారు.

# గ్రామసభ సమావేశం..! బొమ్మపూర్



మహాదేవపూర్ ఫిబ్రవరి 06 (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల్ శుక్రవారం రోజున బొమ్మపూర్ గ్రామపంచాయతీ నందు సర్పంచ్ శ్రీ చీర్ల చంద్రశేఖర్ అధ్యక్షతన గ్రామసభ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో రాబోవు వేసవికాలం దృష్ట్యా గ్రామంలో ఎక్కడ తాగునీటి సమస్య లేకుండా చూడాలని గ్రామంలో ఏర్పడిన పైప్ లైన్ లీకేజీలను సరిచేయాలని మరియు ఎస్సీ కాలనీ అందు కొత్త మోటారు బిగించుటకు గాను, గ్రామపంచాయతీ నందు అంగన్వాడీ బిల్డింగు మిగతా పనులను పూర్తి చేయుటకు గాను,స్మశాన వాటిక యందు లైటింగ్ ఏర్పాటు చేయుటకు గాను వీధిలైట్లు పనిచేయని చోట కొత్త లైట్లు ఏర్పాటు చేయుటకు గాను ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి బిల్డింగ్ల చుట్టూ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయుటకు గాను గ్రామసభ సమావేశంలో తీర్మానించినది గ్రామ పంచాయతీకి వచ్చే నిధులను బట్టి పనులను పూర్తి చేస్తామని, ప్రజలకు తెలియజేయడం జరిగింది వికలాంగుల గ్రూపులు కూడా ఏర్పాటు చేసుకోవాలని సర్పంచ్ సూచించారు ఇట్టి గ్రామసభ సమావేశంలో ఉప సర్పంచ్ వెన్నపురెడ్డి సురేందర్ రెడ్డి కార్యదర్శి ప్రసాద్, వార్డు సభ్యులు నాగలక్ష్మి, నిరంజన్,రాజు, దేవేంద్ర మరియు గ్రామ ప్రజలు, గ్రామ సిబ్బంది పాల్గొని గ్రామసభను విజయవంతం చేయడం జరిగింది

# అంతర్జాతీయ టోర్నీకి ఎంపికైన నల్లమల క్రీడాకారుడు



అచ్చంపేట ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర ) : లిఅచ్చంపేట మండలం దేవులతండాకు చెందిన సభావాత్ బాబు నాయక్ భారత బాల్ బ్యాడ్మింటన్ జట్టుకు ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ వివి రమణ ఒక ప్రకటనలో వెల్లడించారు. లిఈ సందర్భంగా ఇండోనేషియా దేశంలోని బాలిలో ఈ నెల 13వ తేదీ నుంచి 19వ తేదీ వరకు జరగనున్న అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. నల్లమల లో మారుమూల గ్రామానికి చెందిన గిరిజన క్రీడాకారుడు సభవత్ బాబు నాయక్ అంతర్జాతీయ స్థాయికి ఎంపిక అవడం పట్ల గ్రామస్తులు కుటుంబ సభ్యులు అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.లి

# కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రచారం నిర్వహించిన పొంగులేటి ప్రసాద్ రెడ్డి



కల్లూరు,ఫిబ్రవరి06(విజన్ ఆంధ్ర ) మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం లో భాగంగా శుక్రవారం 03 వ వార్డు మరియు 04 వ వార్డు మరియు 18 వార్డులల్లో మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు కోసం మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించి ఇంటి ఇంటికి స్వయంగా వెళ్లి మున్సిపల్ ఎన్నికలు ప్రచారం చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్.

ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు,చౌదరి బాబు, లక్కినేని కృష్ణ, లక్కినేని రమేష్ కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యావంతురాలు- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని స్వరూప ను గెలిపించండి

కల్లూరు ఫిబ్రవరి 06 (విజన్ ఆంధ్ర) : మున్సిపాలిటీ పరిధి 19 వ వార్డులో సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఉన్నత విద్యావంతురాలు ఖమ్మంపాటి స్వరూప రమేష్ ను గెలిపించాలని గురువారం శాంతినగర్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ ఇంచార్జ్ దిండిగల రాజేందర్ అన్నారు .ఎన్నికల ప్రచారంలో భాగంగా శాంతినగర్ 1 లో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుసుకొని విద్యావంతురాలైన స్వరూపాలు గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కల్లూరు ని ఏ విధంగా అభివృద్ధి చేశారో మీ అందరికీ తెలుసని, ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తే కల్లూరు మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందని, అందుకు మీ అందరి సహకారం కావాలని అన్నారు. 19 వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఉన్నత విద్యావంతురాలని, సమస్యలపై అవగాహన కలిగిన అభ్యర్థి అని, వార్డు పరిధిలో ఏ సమస్య ఉన్న అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తుందని, అటువంటి అభ్యర్థిని మీరు గెలిపించుకోవాలని అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే వార్డు పరిధిలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామని మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేసి గెలిపించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో



మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, వెంగళ వెంకటేశ్వర్లు, మాతిపోగు రాము, మోదుగు రమేష్, వెంగళ సురేష్ ,వెంగళ రాము, మాతిపోగు ముఖేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి 15 తేదీ నుండి ఈ-ఆఫీస్ విధానం పక్కాగా అమలు కావాలి

# తెలంగాణను దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దడమే ధ్యేయం

...మొదటి పేజీ తరువాయి...

ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, ఇతర ప్రజాప్రతినిధులు సీ.ఎంకు పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు.

తెలంగాణ యూనివర్సిటీలో రూ. 20 కోట్ల అంచనా వ్యయంతో వేర్వేరుగా నిర్మించనున్న ఎస్సీ బాలుర, బాలికల హాస్టళ్ల నిర్మాణ పనులకు సీ.ఎం శంకుస్థాపన చేశారు. అలాగే, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, ఇందల్వాయి లో సిబ్బంది నివాస గృహాలు (స్టాఫ్ క్వార్టర్స్), అదనపు సౌకర్యాల నిర్మాణానికి సంబంధించిన పనులకు, రూ.600 కోట్లతో ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలకు, తెలంగాణ యూనివర్సిటీలో రూ. 1.36 కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి, రూ.43 కోట్లతో ఆడిటోరియం, పరిపాలనా భవనం (అడ్మిన్ బిల్డింగ్), సీఎస్ఈ భవనం విస్తరణకు సంబంధించిన పనులకు, రూ. 21 కోట్లతో రోడ్ల నిర్మాణం, విస్తరణ తదితర పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా తెలంగాణ యూనివర్సిటీలో రూ. 18 కోట్లను వెచ్చిస్తూ నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ కు ప్రారంభోత్సవం చేశారు. 1614 స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద రూ. 200 కోట్ల విలువ చేసే చెక్కును పంపిణీ చేశారు. విధి నిర్వహణలో మృతి చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య, సీ.సీ.ఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఎక్స్ గ్రేషియా చెక్కులను సీ.ఎం రేవంత్ రెడ్డి తన చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నో ప్రత్యేకతలు కలిగిన నిజామాబాద్ జిల్లా అంటే తనకు ప్రత్యేక అభిమానమని అన్నారు. నిజామాబాద్ గడ్డ మీద నుండే ప్రజాకవి దాశరథి నా తెలంగాణ కోటి రతనాల వీణ అని నినదించారని గుర్తు చేశారు. ఇదే జిల్లా నుండి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్ రావు వంటి నిజాయితీ కలిగిన మచ్చ లేని నాయకులు



ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో 10 సంవత్సరాలు, కేంద్రంలో 12 సంవత్సరాలుగా అధికారంలో కొనసాగిన గత పాలకులు నిజామాబాద్ జిల్లా అభివృద్ధిని పూర్తిగా విస్మరించాయని సీ.ఎం రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. అందుకే 1931 సంవత్సరంలోనే నిజామాబాద్ మున్సిపాలిటీగా ఏర్పాటైనప్పటికీ, స్మార్ట్ సిటీగా గుర్తింపు దక్కలేదని ఆవేదన వెలిబుచ్చారు. ఈ విషయమై స్థానిక పార్లమెంటు సభ్యుడు కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తేవడం లేదని ప్రశ్నించారు. తమ ప్రభుత్వాన్ని ఆదరిస్తే నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను అన్ని రంగాలలో ప్రగతి బాట పట్టిస్తామని సీ.ఎం స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ జిల్లాకు చెందిన దివంగత నేత డి.శ్రీనివాస్ పీ.సీ.సీ అధ్యక్షుడిగా, వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎల్పీ నేతగా ఉంటూ తమ పార్టీని రెండు పర్యాయాలు వరుసగా అధికారంలోకి తెచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం మహేష్ కుమార్ గౌడ్ సారథ్యం, తన నాయకత్వంలో రానున్న 2029 ఎన్నికల్లోనూ ప్రజా ప్రభుత్వమే వరుసగా అధికారంకి వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో నిజామాబాద్ కార్పోరేషన్ సహా, ఉమ్మడి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటామనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. గత రెండేళ్ల కాలంలోనే ఉమ్మడి జిల్లాలోని మున్సిపల్ పట్టణాల అభివృద్ధి కోసం రూ.1045 కోట్ల నిధులను కేటాయించామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నగరాలు, మున్సిపల్ పట్టణాలకు 17,400 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశామని సీ.ఎం వెల్లడించారు.

అయితే తమ ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తుందోనని భయంతో మెజారిటీ బల్దియాలలో మేయర్లు, చైర్మన్లుగా కొనసాగిన ప్రతిపక్ష పార్టీల వారు ఆ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టకుండా ప్రగతిని అడ్డుకున్నారని ఆక్షేపించారు. ఇప్పుడు ప్రజలకు మంచి అవకాశం వచ్చిందని, మున్సిపల్ ఎన్నికలలో ప్రజా ప్రభుత్వాన్ని ఆదరిస్తే పట్టణాలు, నగరాలను మరింతగా అభివృద్ధి చేసేందుకు నూటికి నూరు శాతం ప్రభుత్వం కంకణబద్ధమై కృషి చేస్తుందని సీ.ఎం రేవంత్ రెడ్డి భరోసా కల్పించారు. నిజామాబాద్ జిల్లాకు ఎయిర్ పోర్ట్ తెస్తామని, ప్రాణహిత-చేవెళ్ళ 21(ఎ) ప్యాకేజీ పనులను పూర్తి చేయించి 2లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు.

మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వసతి కల్పిస్తూ ప్రభుత్వం ఆర్టీసీ సంస్థకు రూ. 9వేల కోట్లు చెల్లించిందని, మహిళా సంఘాలకు వెయ్యి అద్దె బస్సులు అందించామని గుర్తు చేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పటికీ ఉచిత విద్యుత్, రాయితీపై రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 3.17 కోట్ల మందికి ప్రతీ నెల సన్న బియ్యం పంపిణీ, రైతులకు మద్దతు ధరతో పాటు సన్నాలకు క్వింటాకు 500 చొప్పున బోనస్ తదితర వాటిని అమలు చేస్తున్నామని అన్నారు. ఇదివరకు జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల వల్లనే రైతులు పంటలు పండిస్తూ ఆత్మగౌరవంతో జీవనాలు వెళ్లదీస్తున్నారని అన్నారు. తనపై ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎన్ని లేనిపోని విమర్శలు చేసినా పట్టించుకోనని, అన్ని కులాలు, మతాలను సమన్వయము చేస్తూ తెలంగాణా రాష్ట్రాన్ని అభివృద్ధి పరంగా నెంబర్ వన్ గా తీర్చిదిద్దడమే ప్రధాన సంకల్పంతో ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. బహిరంగ సభలో వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు తాహెర్ బిన్ హందాన్, మానాల మోహన్ రెడ్డి, అన్వేష్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారద, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, సుడా చైర్మన్ కేశ వేణు మాజీ ఎమ్మెల్సీలు ఆకుల లలిత, అర్కల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

నిజామాబాద్, ఫిబ్రవరి 06 :( విజన్ ఆంధ్ర) మున్సిపల్ ఎన్నికలలో ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకుండా, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని సూచించారు. హైదరాబాద్ నుండి మున్సిపల్ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ శుక్రవారం ఉమ్మడి నల్గొండ, నిజామాబాద్ జిల్లాల జనరల్ అబ్జర్వర్లు, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ, ఎన్నికలను నిష్పక్షపాతంగా, పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఆమె వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లకు సూచనలను చేశారు. ఎన్నికల సందర్భంగా అక్రమ మద్యం, డబ్బు, ప్రలోభాలకు గురి చేసే సామాగ్రిని ఎప్పటికప్పుడు ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి బృందాలు నిరంతరం నిఘా ఉంచాలని, అలాగే అంతరరాష్ట్ర సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయాలని, రౌడీ షీట్ నమోదైన వారిపై పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా షాడో టీమ్ నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, నిజామాబాద్ తో పాటు ఇంచార్జ్ జిల్లా ఎన్నికల అధికారి హోదాలో కామారెడ్డి జిల్లాలో కూడా మున్సిపల్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దృష్టికి తెచ్చారు.

వీ.సీ అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి నగర పాలక సంస్థ పరిధిలో ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగుల కోసం కలెక్టరేట్ లో పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కోసం చేసిన ఏర్పాట్లను, ఫెసిలిటేషన్ సెంటర్ ను నిశితంగా పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ఎన్నికల సాధారణ పరిశీలకులు సిహెచ్.సత్యనారాయణ రెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భార్యతో విభేదాలు... అనుమానాస్పద పరిస్థితుల్లో యువకుడి మృతి

### పేట్ బషీరాబాద్ పరిధిలో విషాద ఘటన: కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు



పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర): పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొంపల్లి గ్రామం ఎన్‌సీఎల్ నార్త్ ప్రాంతంలో నివాసం ఉంటున్న ధర్మ తేజ (27) అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది. మృతుడు విద్యాసంస్థల్లో భోజనశాల బాధ్యతలు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నట్లు తెలిసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ధర్మ తేజకు అతని భార్య తేజశ్రీతో గత కొన్ని రోజులుగా కుటుంబ పరమైన విభేదాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 5న తేజశ్రీ తన పుట్టింటికి వెళ్లినట్లు సమాచారం. భార్య దూరమవడంతో ధర్మ తేజ తీవ్ర మనోవేదనకు గురైనట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 6 ఉదయం సుమారు 7 గంటల సమయంలో అతడు తన నివాసంలో అపస్మారక స్థితిలో కనిపించాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే అతడిని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, అక్కడ పరీక్షించిన వైద్యులు అతడు అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పేట్ బషీరాబాద్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతికి గల కారణాలపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నివేదిక అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

ఈ ఘటనతో ఎన్‌సీఎల్ నార్త్ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. యువ వయసులోనే ధర్మ తేజ మృతి చెందడం కుటుంబ సభ్యులను, స్థానికులను తీవ్రంగా కలచివేసింది

## వీధి కుక్కల దాడి10 మేకపిల్లలు మృతి

### 40 వేలు నష్టం

నడిగూడెం,ఫిబ్రవరి 06 (విజన్ ఆంధ్ర):వీధి కుక్కల దాడిలో పది మేకపిల్లలు బలి అయిన సంఘటన మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో గురువారం రోజు రాత్రి జరిగింది. నారాయణపురం గ్రామానికిచెందిన తీగల శ్రీను మేకల మందపై వీధి కుక్కలు దాడి చేశాయి.ఈ దాడిలో10 మేకపిల్లలు అక్కడికక్కడే మృతి చెందాయి.మేకల పాకలోకి చొరబడిన కుక్కలు దాడి చేయడంతో రైతుకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది. సుమారు 40 వేల రూపాయల నష్టం జరిగిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.



# ఇందూరులో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ రాబోతుంది

## 17 ఏళ్లుగా అవినీతి సొమ్మును పోగు చేసుకుని పన్ను కట్టని అవినీతి పరుడు 19 డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి

## ఈ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పిసిసి అధ్యక్షుడు ఎన్ని కోట్లకు అమ్ముడుపోయాడో ప్రజలకు సమాధానం చెప్పాలి

నిజామాబాద్ ఫిబ్రవరి06:( విజన్ ఆంధ్ర) : ఇందూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ రాబోతుందని, 19 డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి 17 ఏళ్లుగా మున్సిపల్ కార్పొరేషన్ లో ఆస్తి పన్ను కట్టకుండా ఎగగొట్టి ఇప్పుడు కార్పొరేటర్ సీటు వచ్చిందని అక్షరాల 8 కోట్ల 16 లక్షల పైచిలుకు పన్ను కట్టిన అతను గెలిస్తే డివిజన్ కు డివిజన్ ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. అసలు ఆయనకు ఏం అనుభవం ఉందని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ టికెట్ ఇచ్చారని ఎన్ని కోట్లకు మహేష్ కుమార్ అమ్ముడు పోయారని ఆరోపించారు. డివిజన్ లో ప్రజలకు డబ్బు ఆశ చూపి ఓట్లు వేయించుకునే కుట్ర పన్నుతున్నారని ఎమ్మెల్యే విమర్శించారు అవినీతిపరుడైన ఆయన మరియు రాజకీయ పరిజ్ఞానం లేని ఆయన సతీమణికి ఏ విధంగా టికెట్ ఇచ్చారో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఆయన ఒక వ్యాపారవేత్త అని ప్రజలు అతనిని గెలిపిస్తే రాజకీయాలను వ్యాపారంగా మార్చి ఇందూరును పూర్తిగా కబ్జా చేసి ఎక్కడపడితే అక్కడ తమ వ్యాపార సామ్రాజ్యాలు విస్తరింప చేస్తారని ఆయన దుయ్యబట్టారు. అదే డివిజన్ లో బిజెపి పార్టీ నుండి తమ అభ్యర్థి అయిన నా సోదరుడు లాంటి నాగోళ్ళ లక్ష్మీనారాయణ ఎటువంటి మచ్చలేని నాయకుడని అందుకే సర్వేలన్నీ అతను దాదాపు 45 శాతం మెజారిటీతో గెలుస్తాడని ప్రకటిస్తున్నాయని అన్నారు. తను ఎమ్మెల్యేగా గెలిచి దాదాపు రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఎక్కడ కూడా అవినీతికి తావివ్వకుండా పేదలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించడం కోసం నిరంతరం కృషి చేస్తున్నానని అన్నారు. బిజెపి అంటేనే అభివృద్ధి అని అభివృద్ధి అంటేనే బిజెపి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో మెజార్టీ స్థాయిలో బిజెపి పార్టీ గెలుస్తుందని ఇందూర్ మున్సిపల్ కార్పొరేషన్ పై బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన అన్నారు. అవినీతిరహిత కార్పొరేషన్ను తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నీతి నిజాయితీకి మారుపేరైన నాగోళ్ళ లక్ష్మీనారాయణ ను 19వ డివిజన్ ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే 42వ డివిజన్ బిజెపి అభ్యర్థి బెల్లాల్ శశాంక్, 43 వ డివిజన్ బిజెపి అభ్యర్థి సోమలింగం తమ సంబంధిత డివిజన్ వాసులు గెలిపించి ఆశీర్వదించాలని కోరారు.

## ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కు కార్మిక వర్గం సిద్ధం కావలి..... ఎస్.కె బషీర్

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి06(విజన్ ఆంధ్ర) కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం ప్రజల సిద్ధం కావాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్.కె బషీర్ పిలుపునిచ్చారు.శుక్రవారం పెద్దవూర మండల కేంద్రంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా ఆశ వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో డాక్టర్ నాగేష్ కు సమ్మె కరపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బషీర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక రైతాంగ వ్యతిరేక నిర్ణయాలను వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు.ఈ విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక వర్గం రైతాంగం పెద్ద ఎత్తున పోరాడుతుందని అన్నారు.అందులో భాగంగానే ఫిబ్రవరి 12న,10 కేంద్ర కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ఫెడరేషన్లు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చారని అన్నారు.ఈ సమ్మె నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఒక హెచ్చరిక అని అన్నారు.కార్మిక వర్గం వందేళ్ళ క్రితం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక హక్కులను కాలరాచారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను లూటీ చేస్తూ కార్పొరేట్లకు దోచిపెడుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలను వెనక్కి కొట్టడం కోసం ఈ పోరాటం చేస్తున్నామని అన్నారు. ఈ సమ్మె జయప్రదం కోసం అన్ని యూనియన్ జనరల్ బాడీ సమావేశాలు సమ్మె నోటీసులు బైక్ ర్యాలీలు సభలు సమావేశాలు విస్తృతంగా నిర్వహించి కార్మిక వర్గంలోకి వెళ్లాలని కోరారు.140 కోట్ల మంది ప్రజల ప్రయోజనాల కోసం జరుగుతున్న ఈ సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు వెంకటమ్మ సత్తెమ్మ జయమ్మ శోభ అలివేలు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కావాలంటే...నానో యూరియా కొనాల్సిందే...



### -రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ముంతాజ్ ట్రేడర్స్

### -భాజపా మండల అధ్యక్షులు పెద్ది జగపతిబాబు

వాజేడు,ఫిబ్రవరి6(విజన్ ఆంధ్ర): యూరియా కావాలంటే.. నానో యూరియా కొనాల్సిందే.. అని ధర్మవరం గ్రామంలో ముంతాజ్ ట్రేడర్స్ షాప్ యజమాని రైతులపై ఒత్తిడి తెస్తున్నారని భాజపా మండల అధ్యక్షులు పెద్ది జగపతిబాబు శుక్రవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.350 రూపాయల యూరియా బస్తా.. కోసం 600 రూపాయల నానో యూరియా కొనాలని రైతులను ఇబ్బంది పెట్టడం ఏంటని ప్రశ్నించారు. నానో యూరియా కొనకపోతే యూరియా బస్తా ఇవ్వమని ముంతాజ్ ట్రేడర్స్ యజమాని తెగేసి చెబుతున్నారన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజనులను ఆసరాగా చేసుకుని అధిక ధరలకు పురుగుమందులు విక్రయిస్తున్నారని ఆరోపించారు. యూరియా అందుబాటులో ఉన్న కృత్రిమ కొరత సృష్టించి, యూరియా బస్తా టార్గెట్ గా చేసుకొని, ఇతర పురుగు మందులను రైతులకు ఒత్తిడితో అంటగడుతూ..గిరిజన,పేద రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని జగపతి పేర్కొన్నారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు స్పందించి, అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్న వ్యాపారస్తుల లైసెన్సులను రద్దుచేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే భాజపా పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి జరుగుతుందని హెచ్చరించారు

## మున్సిపల్ ఎన్నికల్లో బీసీల ఓట్లు బీసీలకే వేసుకోవాలంటూ సంతకాల సేకరణ



మిర్యాలగూడ, ఫిబ్రవరి 06,( విజన్ ఆంధ్ర): ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికలలో పార్టీలకు అతీతంగా బీసీలంతా ఏకమై బీసీల ఓట్లు బీసీ అభ్యర్థులకే వేసుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ కోరారు. జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న దగ్గర బీసీల ఓట్లు బీసీలకే వేసుకోవాలని పట్టణంలోని స్థానిక అమరవీరుల స్తూపం వద్ద బిసి జె ఎ సి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం లింగంగౌడ్ మాట్లాడు తూ జనరల్ స్థానాలంటే కేవలం అవేవో అగ్రకులాలకు రిజర్వేషన్లు అన్నట్లు ఫీల్ అవుతున్నారని జనరల్ స్థానాలు వారికి పి అగ్రిమెంటు అన్నట్లు అన్ని పార్టీలు కూడా ఆ విధంగానే ఆలోచిస్తున్నాయని బీసీలంతా ఐక్యమై మన యొక్క ఐక్యమత్యాన్ని చాటాలన్నారు. జనరల్ స్థానాల్లో కూడా బీసీలు పెద్ద ఎత్తున విజయం సాధించి బీసీల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, బంటు కవిత,ఎస్సీ నాయుడు,చిత్రం ఉమ, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగనాయక్, విజయలక్ష్మి, శ్రీలత, పార్వతి, లవన్ కుమార్,వెంకటేష్,సందీప్ ఉష,రేణుక,గాయత్రి, మౌనిక,ప్రభంజన్,సందీప్,వసంత,రాజు,కుమారి, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నమ్మకమే నా బలం..

### - 14వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

### - ఓటర్లకు హామీ ఇచ్చిన తలారి యాదయ్య



చేవెళ్ల,ఫిబ్రవరి 06 (విజన్ ఆంధ్ర): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చానని, తనకు ఒకసారి అవకాశం కల్పిస్తే 14వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి తలారి యాదయ్య స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వార్డులో విస్తృతంగా పర్యటించిన ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తలారి యాదయ్య మాట్లాడుతూ... గతంలో బీఆర్ఎస్ పాలనలోనే పట్టణాలు, కాలనీలు అభివృద్ధి బాట పట్టాయని పేర్కొన్నారు. అప్పట్లో చేపట్టిన రహదారి నిర్మాణాలు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు వంటి పనులు ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని గుర్తు చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అప్పట్లో ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు నిలిచిపోయాయని విమర్శించారు. మున్సిపాలిటీల్లో కొత్త పనులు ప్రారంభం కావడం లేదని, ప్రజలకు ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని ఆరోపించారు. ఒక్కో కుటుంబానికి నెలకు రూ. 2500, కల్యాణ లక్ష్మీ, తులంబ్రాలు, పెన్షన్లు వంటి హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తాను గెలుపొందితే 14వ వార్డును సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం తన ప్రధాన లక్ష్యమని యాదయ్య వెల్లడించారు. సీసీ రోడ్ల నిర్మాణం, అండర్ డ్రైనేజీ వ్యవస్థ, స్ట్రీట్ లైట్ల ఏర్పాటు, తాగునీటి సరఫరా మెరుగుదలతో పాటు పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ప్రతి సమస్యపై స్పందిస్తూ పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు పెద్దలు, అభిమానులు పాల్గొని యాదయ్యకు తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను కోరారు. ప్రచార సమయంలో యాదయ్యకు వార్డు ప్రజల నుంచి సానుకూల స్పందన లభించిందని తెలిపారు. తమ సమస్యలను నేరుగా చెప్పుకునే అవకాశం రావడంతో స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గరిడేపల్లి మండలంలో పేకాట స్థావరంపై దాడి: ముగ్గురి అరెస్ట్



గరిడేపల్లి, ఫిబ్రవరి 6 విజన్ ఆంధ్ర : మండల పరిధిలోని సర్వారం గుట్టల ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి చేశారు. నమ్మదగిన సమాచారం మేరకు స్పెషల్ బ్రాంచ్ అధికారులు ఈ దాడి నిర్వహించారు.

ముఖ్య అంశాలు:

- పరారీలో ఆరుగురు: పేకాట ఆడుతున్న మొత్తం 9 మందిలో, పోలీసులను చూడగానే ఆరుగురు వ్యక్తులు అక్కడి నుండి తప్పించుకున్నారు.
- ముగ్గురి అరెస్ట్: పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరించి ముగ్గురు వ్యక్తులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.
- వాహనాల స్వాధీనం: ఘటనా స్థలంలో ఉన్న రెండు బైకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

# ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి... బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి..



బోధన్, ఫిబ్రవరి 06(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 15,16,04 వ వార్డులలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభ్యర్థులు కందికట్ల శ్రీనివాస్, మీర్జాపూర్ అర్వింద్, భార్గవి స్వప్నిల్ లకు మద్దతుగా వార్డులలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన్ పట్టణాన్ని అభివృద్ధిలో ముందుంచాలంటే బీజేపీ రావాలని, కాంగ్రెస్ పాలనతో అభివృద్ధి ఆగిపోయిందని, బీజేపీ పాలనలో రోడ్లు, నీటి సరఫరా, అన్ని పథకాలు ప్రజలకు అందుతాయని ఆయన అన్నారు. బీజేపీతోనే పట్టణం మార్పు చెందుతుందని, కేంద్రంలోని మోదీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిగా అమలు చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి పథకాలు అందేలా కృషి చేస్తామని ఆయన హామీనిచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, బీజేపీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శ్రీధర్, ఎడపల్లి మండల అధ్యక్షులు ఇంద్రకరణ్, యోగేష్, అజయ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలవికాస సంస్థ చేతిపంపుల ఏర్పాటు



వాజేడు,ఫిబ్రవరి6(విజన్ ఆంధ్ర): కాపెడు స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూద్దు రాజు ఆదేశాలతో కెనడా బాలవికాస సంస్థ సహాయ సహకారాలతో ఏజెన్సీ ప్రాంతమైన వాజేడు మండలం, సుందరయ్య కాలనీ, శ్రీరామ్ నగర్ గ్రామాలలో చేతి పంపులు ఏర్పాటు చేశారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల నీటి దాహం తీర్చడానికి చేతి పంపులు ఏర్పాటు చేసిన బాలవికాస సంస్థ, కాపెడు సంస్థ లకు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకూరు, గుమ్మడిదొడ్డి సర్పంచులు రాజబాబు, భరత్ కుమార్, సంస్థ సభ్యులు గొంది కామేష్, ప్రశాంత్, స్వరూప, రమాదేవి, ఉష, పద్మ తదితరులు పాల్గొన్నారు

# 4 లేబర్ కోడ్ల రద్దు కోసం ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

### అలీఫ్ ఇండస్ట్రియల్ ఏరియాలో కార్మికులకు కరపత్రాల పంపిణీ

### సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ పిలుపు







బాచుపల్లి, ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని, ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు అలీఫ్ ఇండస్ట్రియల్ ఏరియాలో పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు సిఐటియు నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా భారతదేశాన్ని మార్చే కుట్ర చేస్తోందని తీవ్ర విమర్శలు చేశారు. పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లకు లాభాలు చేకూర్చేలా కార్మికులను నిర్వీర్యం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆరోపించారు. వీరపోరాటాలు, ప్రాణ త్యాగాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 2019--2020 సంవత్సరాల్లో 4 లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు. కార్మిక వర్గం నిరంతర పోరాటాల ఫలితంగా ఇప్పటివరకు వాటి అమలును అడ్డుకోగలిగామని, అయితే తాజాగా మోదీ ప్రభుత్వం కార్పొరేట్ల "సులభతర వ్యాపారం" పేరుతో లేబర్ కోడ్ల అమలుకు మార్గం సుగమం చేసిందని పేర్కొన్నారు. 2025 నవంబర్ 21న లేబర్ కోడ్ల అమలుకు నోటిఫికేషన్ జారీ చేసి, శీతాకాల పార్లమెంట్ సమావేశాలు ముగిసే సమయంలో హడావుడిగా వాటిని నోటిపై చేయడం ద్వారా కార్మిక వ్యతిరేక వైఖరిని స్పష్టంగా చూపిందన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచడం, విద్యుత్ సవరణ బిల్లు--2025, విత్తన సవరణ చట్టం, ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి వంటి విధానాలతో శ్రమజీవులపై దాడి చేస్తోందని విమర్శించారు. 4 లేబర్ కోడ్ల అమలుతో దేశవ్యాప్తంగా సుమారు 40 కోట్ల సంఘటిత, అసంఘటిత కార్మికులు, వారి కుటుంబాలు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని, కార్పొరేట్ల లాభాల కోసమే ప్రభుత్వం ఈ చట్టాలను అమలు చేస్తోందని రాథోడ్ సంతోష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బాచుపల్లి మండలంలోని కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు, ప్రజాతంత్రవాదులు, ప్రజా సంఘాలు ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పెంటయ్య, లక్ష్మి, రాములు, పి. నరసింహ, నారాయణ, సునీత, అలివేలు, పి. స్వామి, మనీ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

**-చేవెళ్ల 10వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి నడిమొల్ల శంకర్ విస్తృత పర్యటన**

**-ప్రజల సమస్యలపై ప్రత్యక్ష అవగాహన**

**- గెలిస్తే మౌలిక వసతులకు ప్రాధాన్యత, హామీ**

చేవెళ్ల,ఫిబ్రవరి 06 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నడిమొల్ల శంకర్ ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు. శుక్రవారం ఉదయం నుంచే వార్డులోని పలు కాలనీలు, వీధుల్లో పర్యటిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లను నేరుగా కలుసుకుని వారి అభిప్రాయాలు, సమస్యలను శ్రద్ధగా వింటూ పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా నడిమొల్ల శంకర్ మాట్లాడుతూ... ప్రజాసేవే తన రాజకీయ ఆశయమని పేర్కొన్నారు. కౌన్సిలర్‌గా అవకాశం కల్పిస్తే 10వ వార్డులో అభివృద్ధికి తొలి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. ముఖ్యంగా రహదారుల మరమ్మతులు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సరఫరా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు. వార్డులో సీసీ రోడ్ల నిర్మాణం, అండర్ డ్రైనేజ్ పనులు, వీధి దీపాల ఏర్పాటు, పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ప్రతి కాలనీ సమానంగా అభివృద్ధి చెందేలా ప్రణాళికతో ముందుకు సాగుతామని భరోసా ఇచ్చారు. ప్రజలతో నేరుగా అనుసంధానమై పనిచేసే పాలన తీసుకురావడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని వివరించారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మహిళలు, పేదలు, కార్మికులు, రైతులకు ఉద్దేశించిన పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు ప్రతి ఇంటికీ అందేలా వార్డు స్థాయిలో చొరవ తీసుకుంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని కోరిన నడిమొల్ల శంకర్, ప్రజల సహకారంతో 10వ వార్డును అభివృద్ధిలో ముందంజలో నిలబెడతానని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అలంపూర్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం

**→ పాల్గొన్న ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్**

అలంపూర్ ఫిబ్రవరి 06(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అలంపూర్ మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారం సందర్భంగా శుక్రవారం ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ .ఏ. సంపత్ కుమార్ గారు ఎన్నికలో బరిలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ, అలంపూర్ మున్సిపాలిటీ లో ప్రధాన సమస్య నివాస స్థలాలు (ప్లాట్ల) సమస్య, దేవాలయాన్ని ఆనుకుని ఉన్న ఇండ్లు ఈ రెండు సమస్యలకు పరిష్కారం చేయడానికి నేను ఈరోజు మీ ముందుకు వచ్చానని అన్నారు.గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఇండ్లు రేషన్ కార్డులు జాబులు ఇవ్వలేదు కనుకనే గద్దెదిగిందని ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు, ఉచిత కరెంటు బిల్లులు వస్తున్నాయని కనుక ప్రతి ఒక్కరు



కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని అన్నారు.

టీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడంతో పాటు ఈ నియోజకవర్గాన్ని ఈ తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తూ కుటుంబ పాలన లో తెలంగాణను నాశనం చేశారని ప్రజల బతుకుని ఆగం చేశారని సంపత్ కుమార్ కుమార్ మండిపడ్డారు.మార్చి 31 తర్వాత ఇంకా తదితర అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించ బోతున్నారని పేదల ప్రభుత్వం ప్రజాపాలన తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకుపోతా ఉంది అని అన్నారు.

అధికారంలో పైన కాంగ్రెస్ పార్టీ ఉంది కనుక ఏ అభివృద్ధిపై జరగాలన్న పైన రేవంత్ రెడ్డి సంతకం పెడితేనే జరుగుతుంది కనుక మీరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అభ్యర్థులు మీ అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మీ మీ సమస్యలను తీసుకెళ్లి వాటి పరిష్కార దిశగా కృషి చేస్తారని అన్నారు. చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అలంపూర్ మున్సిపాలిటీ చైర్మన్ పీఠం కైవసం కాగానే అభివృద్ధికి శ్రీకారం చుడతానని అలంపూర్ మున్సిపాలిటీలో ప్లాట్ల సమస్యతో ఇబ్బంది పడుతున్న వారందరికీ సమస్యను తీర్చి వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తానని సంపత్ కుమార్ తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల అధికారంలో ఉండి ఒక్కటంటే ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టలేదు కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల లోనే అలంపూర్ మున్సిపాలిటీకి 125 ఇళ్ళను ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డి నాయకత్వం లోనే సాధ్యమైందని మీరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి చైర్మన్ పీఠంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కూర్చోబెట్టినట్లయితే ఇంకా 150 పైగానే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని సంపత్ కుమార్ అక్కడ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానే

**ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి,ఎమ్మెల్యే విజయుడు**




అలంపూర్ ఫిబ్రవరి 06(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మున్సిపాలిటీ వరిధిలో శాంతినగర్ పట్టణంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి,ఎమ్మెల్యే విజయుడు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్.కిషోర్ శుక్రవారం నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

ఎమ్మెల్సీ మాట్లాడుతూ , రైతులకు రైతు బంధు, మహిళలకు 2500, తులం బంగారం, అవ్వ తాతలకు 4000 పింఛను, విద్యార్థులకు స్కూటీలు, ఇస్తానని చెప్పి అన్ని వర్గాలను రేవంత్ రెడ్డి మోసం చేశారని అన్నారు. మొదటి ఏడాది లోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తం అన్నారు. ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదు.మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. వడ్డేపల్లి మున్సిపాలిటీలోని చైర్మన్ అభ్యర్థి బాబి ని, బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ సభ్యులను అఖండ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగినది.

## సమస్యలపై దృష్టి.. అభివృద్ధే లక్ష్యం

**→ 17వ వార్డు అభ్యర్థి మడవత్ కృష్ణ నాయక్**

**→ ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి వినతులు**

**→ గెలిస్తే వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ**

చేవెళ్ల,ఫిబ్రవరి 06 (విజన్ ఆంధ్ర) : మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి మడవత్ కృష్ణ నాయక్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శుక్రవారం తన మద్దతుదారులు, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు తదితర మౌలిక వసతులపై స్థానికులు ప్రస్తావించిన సమస్యలను గమనించి, వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కృష్ణ నాయక్ మాట్లాడుతూ... కౌన్సిలర్గా అవకాశం కల్పిస్తే 17వ వార్డు అభివృద్ధినే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. రోడ్ల నిర్మాణం, అండర్ డ్రైనేజ్ సదుపాయాలు, సీసీ రోడ్లు, వీధి దీపాల ఏర్పాటు వంటి పనులకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతానన్నారు. వార్డులో ఉన్న ప్రతి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కార మార్గాలను అమలు చేస్తానని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం



అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తానని చెప్పారు. 200 యూనిట్ల లోపు వినియోగించే గృహాలకు ఉచిత విద్యుత్, రూ. 500కే వంటగ్యాస్ సిలిండర్, అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలను ప్రజలకు వివరించారు. రైతులకు రూ. 2 లక్షల లోపు రుణాలను ఒకేసారి మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. చేతి గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరిన కృష్ణ నాయక్, ప్రజల సహకారంతో 17వ వార్డును అభివృద్ధిలో ఆదర్శంగా నిలబెడతానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గత పదేండ్లు ఎట్లుండె.. ఇప్పుడు ఎట్లాయే తెలంగాణ..

**- పురపోరులో కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టాలి**

**- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి**

**- చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల ప్రచారం**

చేవెళ్ల,ఫిబ్రవరి 06 (విజన్ ఆంధ్ర) : మాజీ సీఎం కేసీఆర్ గత పదేండ్ల పాలనలో తెలంగాణ ఎట్లుండేదని.. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఎట్లాయే తెలంగాణ అని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితారెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా చేవెళ్ల మున్సిపల్ పరిధి దామరగిద్ద 9వ వార్డు, చేవెళ్లలోని 12, 14, 15,16,17,18 వార్డుల్లో శుక్రవారం సబితారెడ్డి ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థులు బేగరి అనిల్ కుమార్, మిట్టలతాదేవిరంగా రెడ్డి, తలారి యాదయ్య, లావన్యసత్తి కృష్ణారెడ్డి, కనకమామిడి నవనీతమల్లారెడ్డి, దండు లతాగౌరిసత్యం, కడమంచి ఆనంద్ తరపున ఓట్లు అభ్యర్థించారు. దామరగిద్ద గ్రామాన్ని ప్రజలు వద్దన్నా మున్సిపల్లో విలీనం చేశారని, ఇకపై పన్నులు, నీటి బిల్లుల మోత ప్రజలపై వేయకుండా కారు గుర్తును గెలిపిస్తే పోరాటం చేసి మరి మీ పై భారాన్ని తగ్గించేందుకు అవకాశం ఉంటుందన్నారు.



మాజీ సీఎం కేసీఆర్ ఒక రైతు కాబట్టే రైతుల పక్షపాతి అని, రైతు చేయి పైన ఉండాలే తప్ప చేయి చాచకూడదనే ఉద్దేశంతో గుంట భూమి ఉన్న రైతుకు కూడా రైతు బంధు నేరుగా వారి ఖాతాల్లో వేసిన ఘనత కేసీఆర్ దేనని, రైతు మరణిస్తే వారి కుటుంబం అప్పుల పాలై రోడ్డున పడకుండా వారం రోజులు తిరగకుండానే రూ.5 లక్షల రైతు బీమాను అందజేశారని అన్నారు. మహిళలు ఆత్మ గౌరవంతో జీవించేలా బిందెలతో రోడ్ల పైకి రాకుండా ఇంటివద్దకు నల్లాల ద్వారా నీరు అందించిన కేసీఆర్ ను రేవంత్ రెడ్డి విమర్శించే స్థాయి కాదన్నారు. యూరియా దొరకక మహిళలు సైతం క్యూలో నిలబడాల్సిన పరిస్థితి దాపురించిందని, రేవంత్ రెడ్డి గెలవగానే కల్యాణ లక్ష్మి పథకం కింద రూ.1 లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి ఇంతవరకు దాని ఊసేలేదన్నారు. ఫ్రీ బస్సు పథకంతో ఆడబిడ్డల ఆత్మగౌరవం పోగొడుతున్నారని, ఫ్రీ బస్సు ఏర్పాటు చేసి ఆడబిడ్డకు ఉచితం చేసి, మగ బిడ్డల వద్ద డబుల్ చార్జీలు వాసులు చేయడం విడ్డురంగా ఉందన్నారు. రూ. 4 వేల పింఛన్ ఊసేలేదని, కేసీఆర్ ప్రభుత్వం ఉంటే దళిత బంధు పథకం అమలయ్యేదని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి బేగరి అనిల్ కుమార్ ను అధిక మెజార్టీతో గెలిపిస్తే మీ వెంట నేనుంటా.. నా వెంట కేసీఆర్ ఉంటారని, మీరు వేస్తున్న ఓటు సబితమ్మ, కేసీఆర్కు అనుకొని వేయాలన్నారు. ప్రచారంలో రామన్నగూడ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి పెద్దోళ్ల గోపాల్ గోపాల్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి, 12వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి మిట్ట లతాదేవి, నియోజకవర్గ బీఆర్ఎస్ మాజీ ఇంచార్జి దేశమొల్ల ఆంజనేయులు, కమ్మెట మాజీ సర్పంచ్ పట్లోళ్ల హన్మంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నర్సిములు, బీఆర్ఎస్ నాయకులు గోనె కరుణాకర్ రెడ్డి, వనం మహేందర్ రెడ్డి, ముకుందం గౌడ్, శేఖర్ రెడ్డి, పోతురాజు మల్లేష్, ఏర్పుల మల్లేష్, ఏర్పుల అంజయ్య, రామస్వామి, ప్రభాకర్, సామెల్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**- ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి మేకల పోచమల్లు**

నస్పూర్, ఫిబ్రవరి 06 (విజన్ ఆంధ్ర) : కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయడం కోసం 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి మేకల పోచమల్లు, రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రైవేటు రంగ పరిశ్రమల సంస్థల సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగింది. మోడీ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ ను 2026 ఏప్రిల్ 1 నుండి అమలు చేయనున్న ప్రకటనను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని కి డిమాండ్ చేస్తూ వెంటనే 29 కార్మిక చట్టాలను. అమలు చేయాలని ఈ కార్పొరేట్ అనుకూల లేబర్ కోడ్లు పని భారాన్ని పెంచుతాయి. కార్మికులకు సంఘటితమయ్యే హక్కు, సమ్మె చేసే హక్కు, ఉద్యోగ భద్రత హక్కు, కార్మిక వర్గం తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న కార్మిక హక్కులను హరించీ వేస్తాయి. ఒకవైపు సంస్కరణ పేరుమీద




ఆదాని, అంబానీ బడా పరిశ్రమలకు లాభాల కోసం లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ రంగ పరిశ్రమలను మూసివేస్తూ అప్పనంగా అమ్మివేస్తూ పరిశ్రమల లో పనిచేస్తున్న కార్మిక వర్గాన్ని వారి కుటుంబలను నడిరోడ్డు మీద నెట్టువేస్తూ ఆత్మహత్యలకు కారకులావుతు హిందుత్వ మతతత్వ ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని పెంచి పోషిస్తూ దేశంలో అన్ని రంగాల ప్రజలను విద్య, వైద్య, ఆర్థిక, రాజకీయ సంక్షోభానికి నెటి వేస్తూ జీవించే హక్కును హరించి వేస్తూ ప్రశ్నించే గొంతుకల పై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను చట్టాలను ఉల్లంఘిస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 2026 ఫిబ్రవరి12న ఒక రోజు అఖిల భారత సమ్మెకు భారత ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల సంఘటిత, అసంఘటిత సింగరేణి కార్మిక వర్గం స్వచ్ఛంతంగా సమ్మెలో పాల్గొని దేశంలో ఉన్న సంఘటిత సంఘటిత కార్మిక వర్గం ఐక్యతను చాటుకోవాలని 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేసేంత వరకు ఆపరస్మృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించేంత వరకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు ఐక్యంగా ఉద్యమించాలని ఐక్య ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు ఎం. పోచమల్లు, చంద్రగిరి శంకర్ కలిసి పిలుపు ఇచ్చారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



కాగజ్ నగర్ జనవరి 06(విజన్ ఆంధ్ర) : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం పార్డి గ్రామంలో 4 గ్రామాల క్రికెట్ టోర్నమెంట్ కౌటాల ఎస్ ఐ చంద్రశేఖర్ తో కలిసి, పార్డి గ్రామ సర్పంచ్ మడావి చందు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఆన్లైన్ ల గేమ్ ల కంటే ఇటువంటి టోర్నమెంట్ నిర్వహించుకొవాలని ఇటువంటి క్రిడల వల్ల మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు సత్తయ్య,సంతోష్, అనిల్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మోతిరాం, సత్యన్న,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల లబ్ధి కోసం రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

**సిరిపురం క్లస్టర్‌లో 60 శాతం నమోదు పూర్తి**

**-- ఏఈఓ మహేష్ యాదవ్**




మర్పల్లి పిబ్రవరి 06 (విజన్ ఆంధ్ర) రైతులు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందాలంటే తమ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సిరిపురం క్లస్టర్ ఏఈఓ మహేష్ యాదవ్ తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రైతుల కోసం అమలు చేస్తున్న పీఎం కిసాన్, బ్యాంకు రుణాలు, పంట రుణాలు, సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు, రైతు బీమా, రుణమాఫీ వంటి పథకాలు పొందాలంటే రైతులు పూర్తి వివరాలతో నమోదు చేసుకోవాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. రైతులు పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా నంబర్ జిరాక్స్ ప్రతులతో సమీప వ్యవసాయ కార్యాలయానికి వచ్చి తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. సిరిపురం క్లస్టర్ పరిధిలో ఇప్పటివరకు సుమారు 60 శాతం రైతుల నమోదు పూర్తయ్యిందని, మిగిలిన రైతులు కూడా ఆలస్యం చేయకుండా వెంటనే నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

రైతుల వివరాల నమోదు కోసం ప్రభుత్వం ఫిబ్రవరి 28 వరకు గడువు విధించిందని, గడువు ముగిసిన తర్వాత నమోదు చేయని రైతులు పథకాల లబ్ధి కోల్పోయే అవకాశం ఉందని పేర్కన్నారు.

# బిఆర్ఎస్ సంక్షేమ పథకాలు గెలుపుకు నాంది

**- కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి**

**- 2వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బర్మత్ ప్రకాష్**





వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06 ( వికారాబాద్ జిల్లా ప్రతినిధి 06 ( విజన్ ఆంధ్ర ) : అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసే వ్యక్తిని గెలిపించాలని 2వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బర్మత్ ప్రకాష్ అన్నారు. ఆశతో కాదు ఆశయంతో మీ ముందుకు వస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల 2వ వార్డుకు చెందిన ధన్నారం గ్రామంలో గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే నేటికీ కొనసాగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అయినా అభివృద్ధి చేయలేదని ఆయన మండిపడ్డారు. ఆరు గ్యారంటీ హామీలలో ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఆయన ధ్వజమెత్తారు. నన్ను ఆదరించి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ కౌన్సిలర్లకు మద్దతుగా ప్రచారం చేసిన పోచారం భాస్కర్ రెడ్డి



బాన్సువాడ ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర). కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా శుక్రవారం ప్రచారం చేసిన ఉమ్మడి నిజామాబాద్ మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. బాన్సువాడ మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కౌన్సిలర్ అభ్యర్థుల కు మద్దతు గా ఎన్నికల ప్రచారం నిర్వహించిన రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మెన్ కాసుల బాలరాజు, ఉమ్మడి నిజామాబాద్ డీసీసీబీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి. బాన్సువాడ పట్టణం లో ని 11 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడుముల లింగమేశ్వర్ కి 16 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బిట్ల సురేందర్ కి మద్దతుగా జరిగిన వారి వారి వార్డులలో జరిగిన అభివృద్ధి పనులను, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించిన కౌన్సిలర్ అభ్యర్థులకు మీ విలువైన ఓటును ? చేతి గుర్తుకు వేసి గడుముల లింగమేశ్వర్ ని, బిట్ల సురేందర్ ని అత్యధిక మెజారిటీ తో కౌన్సిలర్ గా గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు మోహన్ నాయక్, నార్ల సురేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా గుర్తు 'ఎయిర్ కండిషనర్'..

**- గెలిపిస్తే వార్డు అభివృద్ధి నా బాధ్యత**

**- 1వ వార్డు స్వతంత్ర అభ్యర్థి కప్ప రజిత భాస్కర్**

గజ్వేల్, 06 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థి కప్ప రజిత భాస్కర్ శుక్రవారం వార్డులో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలుసుకుని తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కప్ప రజిత భాస్కర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తమకు ఎయిర్ కండిషనర్ గుర్తు కేటాయించడం జరిగిందని తెలిపారు. 1వ వార్డు ప్రజలు తమను ఆశీర్వదించి, ఎయిర్ కండిషనర్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నామని, పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో ముందు వరుసలో నిలిచామని రజిత భాస్కర్ గుర్తుచేశారు. అయితే, కొంతమంది స్వార్థ రాజకీయాల వల్ల తమకు బీ-ఫారం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ టికెట్ రాకపోయినా, ప్రజల ఆశీర్వాదం తమకు సంపూర్ణంగా ఉందని, అందుకే ధైర్యంగా స్వతంత్ర అభ్యర్థిగా ప్రజల ముందుకు వచ్చామని తెలిపారు. తమను గెలిపిస్తే వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని వారు మాటిచ్చారు. ముఖ్యంగా వార్డులో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం. ఇంటింటికి మిషన్ భగీరథ (నల్లా) నీరు సక్రమంగా అందేలా చూడటం. అర్హులైన వృద్ధులకు పెన్షన్లు, నిరుపేదలకు రేషన్ కార్డులు ఇప్పించడం. వీధి దీపాల సమస్యలను తక్షణమే పరిష్కరించడం జరిగిందన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోనే 1వ వార్డును అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దుతామని, ప్రజలకు 24 గంటలూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# త్రాగు నీటి నివారణకు చర్యలు తీసుకోవాలి



- జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్

గంభీరావుపేట, ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర)వేసవి కాలము సమీపిస్తున్న వేల త్రాగునీటి ఎద్దడికి ఆయా గ్రామాల సర్పంచ్ లు, కార్యదర్శులు ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్ పిలుపునిచ్చారు. ఎంపీడీవో రాజేందర్ ఆధ్వర్యంలో గురువారము రోజున గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సర్పంచ్ లు, కార్యదర్శులతో కార్యచరణ ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. నీటి కొరత ఉన్న గ్రామాల్లోని వార్డులలో నివారణకు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు సూచించారు. వేసవిలో నీటి కొరత లేకుండా చూసుకోవలసిన బాధ్యత ఆయా గ్రామాల సర్పంచ్ లు కార్యదర్శులపై ఉందని వివరించారు. ఆయా గ్రామాల సర్పంచులు కార్యదర్శులు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలి కోరారు. సమావేశంలో ఇఈ సుమలత, డిఈ రాము, డిఈఈ పావని, డిఆర్డిపి జయసుధ, ఎంపీఓ సుధాకర్, ఏఈలు ప్రేమ్ చందర్ వేణు లతోపాటు పలు గ్రామాల సర్పంచ్ లు, పంచాయితీకార్యదర్శులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో యువకుడి అనుమానాస్పద మృతి.....

**జీడిమెట్లలో కలకలం... కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు**

జీడిమెట్ల, ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర): జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ ప్రాంతంలో గురువారం ఉదయం ఓ యువకుడు అనుమానస్పదంగా మృతి చెందిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. కుటుంబ కలహాలే కారణమని ప్రాథమికంగా అనుమానం వ్యక్తమవుతోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుత్బుల్లాపూర్‌కు చెందిన గుబ్బల సాయికిరణ్ (32) అనే యువకుడు నివాసంలో మృతిచెందినట్లు సమాచారం. ఇతడు ఆర్కిటెక్చర్ సంబంధిత పనులు చేస్తూ జీవనం సాగించేవాడని, గత కొంతకాలంగా కుటుంబ విషయాలపై మనస్థాపానికి గురవుతున్నాడని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. మృతుడి తల్లి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంఘటన జరిగిన సమయంలో ఇంట్లో ఉన్న పరిస్థితులు, కుటుంబ సభ్యుల వాంగ్మూలాలను పోలీసులు సేకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మృతికి గల పూర్తి కారణాలు పోస్టుమార్టం నివేదిక అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉందన్నారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతోందని జీడిమెట్ల సీఐ తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

ములుగు 5 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర): ములుగు మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన హందిపురం మల్లమ్మ కుటుంబాన్ని మాజీ ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి పరామర్శించి, వారికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ములుగు మాజీ ఉపసర్పంచ్ దండే కర్ణాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో ములుగు సర్పంచ్ తిగుళ్ల కనకయ్య ముదిరాజ్, జహంగీర్ ప్రకాష్ తదితరులు ఉన్నారు.

# ఎలెస్కో హై స్పీడ్ ఈవీ ఆవిష్కరణతో పెట్రోల్ భారం తగ్గింపు దిశగా ముందడుగు

ములుగు: 4 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర): దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలు విస్తృతంగా అందుబాటులోకి రావడంతో ప్రజలపై పెట్రోల్ భారం తగ్గి, డబ్బులు గణనీయంగా ఆదా అవుతున్నాయని గ్రామ సర్పంచ్ నాగరాణి స్వామి గౌడ్, సీరియల్ నటి నికిత చౌదరి పేర్కొన్నారు. గురువారం ములుగు మండలం సింగన్నగూడ గ్రామ పరిధిలోని ఎలెస్కో ఎలక్ట్రానిక్ ద్విచక్ర వాహనాల కంపెనీలో నూతన హై స్పీడ్ ఈవీ వాహనం ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ నాగరాణి స్వామి గౌడ్, సీరియల్ నటి నికిత చౌదరి హాజరై వాహనాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కంపెనీ డైరెక్టర్ మనోహర్ స్వామి, జూనియర్ డైరెక్టర్ రౌనక్, మార్కెటింగ్ మేనేజర్ ఆజాద్ అలీ మాట్లాడుతూ – ప్రజలకు సరసమైన ధరలో ఎలక్ట్రిక్ వాహనాలను అందించడమే లక్ష్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో డీలర్‌షిప్‌లను ఏర్పాటు చేసి విక్రయాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఎలెస్కో ఈవీ వాహనాలు కొనుగోలు చేసిన వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సర్వీస్ సెంటర్లను కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.




ఇప్పటికే ఆధునిక సాంకేతికతతో బ్లూటూత్ సదుపాయం, హై స్పీడ్ ఫీచర్లతో కూడిన కొత్త మోడళ్లను మార్కెట్‌లోకి తీసుకువచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొల్లేపల్లి బాలకృష్ణ, ఉపసర్పంచ్ చరణ్, గ్రామపంచాయతీ కార్యదర్శి సతీష్ రెడ్డి, తెలుగు రాష్ట్రాల డీలర్లు, కంపెనీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా పాఠశాలలో స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన

గరిడేపల్లి, ఫిబ్రవరి 6 విజన్ ఆంధ్ర : గరిడేపల్లిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ (కేజీబీవీ) పాఠశాలలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో "వివక్షను అంతం చేద్దాం – గౌరవాన్ని కాపాడదాం" అనే నినాదంతో కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరితో ప్రతిజ్ఞ చేయించారు.

వైద్యాధికారి సూచనలు:

ముఖ్య అతిథిగా విచ్చేసిన వైద్యాధికారి డాక్టర్ వి. నరేష్ గారు మాట్లాడుతూ, కుష్టు వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యాధి ప్రధాన లక్షణాలను ఈ విధంగా వివరించారు:

శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు ఏర్పడటం.చర్మం మందంగా మారి, జిడ్డుగా మెరవడం. చెవుల వెనుక, వీపు మరియు రొమ్ము భాగంలో నొప్పి లేని గడ్డలు రావడం. అరచేతులు, అరికాళ్లలో స్పర్శ కోల్పోవడం వల్ల చెప్పులు లేదా వస్తువులు జారిపోవడం. కాళ్లు, చేతులు తిమ్మిర్లు పట్టడం మరియు కంటి రెప్పలు వాల్చలేకపోవడం. సకాలంలో గుర్తించకపోతే చేతివేళ్లు, కాలివేళ్లు వంకర్లు తిరిగి అంగవైకల్యం సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.నివారణ మరియు చికిత్స పైన పేర్కొన్న లక్షణాలు ఎవరిలోనైనా కనిపిస్తే వెంటనే స్థానిక ఆరోగ్య కార్యకర్తలకు లేదా ఆశా కార్యకర్తలకు సమాచారం అందించాలని కోరారు. కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే బహుళ ఔషధ చికిత్స ( ఎం డి టి) ద్వారా పూర్తిస్థాయిలో నయం చేయవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు ఎన్. అంజయ్య గౌడ్, పాఠశాల ప్రత్యేకాధికారి శైలజ, ఉపాధ్యాయ బృందం, ఆరోగ్య కార్యకర్తలు కవిత, అంజలి, మరియు ఆశా కార్యకర్త ఉమా తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నిర్మూలనకు సహకరించండి.!

## కోదాడ డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్, ఒంటెపాక అమర్ కుమార్

నడిగూడెం ఫిబ్రవరి 5 ( విజన్ ఆంధ్ర): స్పర్శ్ – లెప్రసీ వ్యాధి నిర్మూలన పక్షోత్సవాలలో భాగంగా నడిగూడెం మండల కేంద్రంలో ని కస్తూర్బా బాలికల వసతి గృహంలో లెప్రసి వ్యాధి పై ప్రతిజ్ఞ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించిన అనంతరం కోదాడ డివిజన్ డిప్యూటీ పారామెడికల్ అధికారి ఒంటెపాక అమర్ కుమార్ మాట్లాడుతూ వివక్షను అంతం చేయడం గౌరవాన్ని కాపాడటం అనే నినాదంతో ప్రతిజ్ఞ ను అన్ని వసతి గృహాలలో, పాఠశాల లో జనవరి 30 2026 నుండి ఫిబ్రవరి 13 2026 వరకు వైద్య ఆరోగ్య శాఖ చే నిర్వహిస్తారని కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, మందమైన మెరిసే జిడ్డు గల చర్మం, చెవులపై ,వీపుపై ,ఎదపై నొప్పిలేని బొడిపెలు, అరచేతులు అరికాళ్లలో స్పర్శ కోల్పోవడం, కాళ్లకు చెప్పులు జారిపోవడం, చేతుల నుండి వస్తువులు జారిపోవడం కాళ్లు చేతులు తిమ్మిర్లు కలిగి ఉ ఒడడం లాంటి లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక ఆశా కార్యకర్తల కు, ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలని వారిని గుర్తించి నిర్ధారణ అనంతరం వారికి ఎం. డి. టి. చికిత్స విధానం ద్వారా వ్యాధిని నయంచేయవచ్చని తెలిపారు. సబ్ యూనిట్ అధికారి సముద్రాల సూరి హెల్త్ అసిస్టెంట్ తొనుకునూరి కృష్ణ మూర్తి, ఎ.ఎన్.ఎం సుజాత,కె. జి. బి. వి ఉపాధ్యాయినులు విజయ, సునీత మౌనిక, అనిత పాల్గొన్నారు.

# కేతకీ సంగమేశ్వర ఆలయంలో దళారుల దౌర్జన్యం

- అనధికార పూజారుల ఆగడాలు
-- ఎండోమెంట్ అధికారుల నిర్లక్ష్యం
- చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ డిమాండ్

జహీరాబాద్ ఫిబ్రవరి 05 (విజన్ఆంధ్ర) : ఝరాసంగం కేతకీ సంగమేశ్వర ఆలయంలో కొంతమంది దళారులు, అనధికార పూజారులు అడ్డగోలుగా వ్యవహరిస్తూ భక్తులను వేధిస్తున్నారని ఝరాసంగం మాజీ ఎంపీటీసీ రజిని ప్రియ సంతోష్ పటేల్ తీవ్రంగా ఆరోపించారు. పూజల పేరుతో భక్తుల నుంచి డబ్బులు వసూలు చేస్తూ, రసీదులు ఇవ్వకుండా ఆలయ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అనధికార పూజారులు అభిషేకాలు, అర్చనలు, గుండం పూజలు, వాహన పూజలు, నిత్యాన్నదానం పేరుతో సొమ్ము కాజేస్తూ గుండాయిజానికి పాల్పడుతున్నా ఎండోమెంట్ యంత్రాంగం పట్టించుకోవడం లేదని విమర్శించారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల అండదండలతో వీరు మరింత రెచ్చిపోతున్నారని ఆరోపించారు. గురువారం ఆలయంలో జరిగిన సంఘటనే ఇందుకు నిదర్శనమని తెలిపారు. గుండం పూజ పేరుతో ఒక అనధికార దళారి పూజారి భక్తుల వద్ద నుంచి రసీదు ఇవ్వకుండా డబ్బులు వసూలు చేస్తూ ఇబ్బందులు కలిగించడంతో, భక్తులు ఆలయ చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో చైర్మన్ మరియు అనధికార దళారి పూజారి మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. ఇలాంటి అనధికార దళారులు, పూజారులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, ఆలయంలో పూజలు పూర్తిగా రసీదు విధానంలోనే నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఎండోమెంట్ అధికారులను రజిని ప్రియ సంతోష్ పటేల్ డిమాండ్ చేశారు.



## లక్ష్యాలు సాధించని వారిపై చర్యలు తీసుకుంటాం.

### కౌటాల మండల సమాఖ్య లో డీఆర్‌డీఓ సమీక్ష

కాగజ్ నగర్ ఫిబ్రవరి06(విజన్ ఆంధ్ర): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రం లో గల సూర్య మండల సమాఖ్య లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి (డీఆర్‌డీఓ) దత్త రావ్ సందర్శించారు. కౌటాల క్లస్టర్‌కు చెందిన చింతలమానే పల్లి, కౌటాల, బెజ్జూరు మండలాలకు చెందిన సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి బ్యాంకు లింకేజ్, శ్రీనిధి రుణాల లక్ష్యాలను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. లక్ష్యాలు సాధించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అలాగే నిరక్షరాశులైన మహిళలకు "అమ్మకు అక్షరమాల" కార్యక్రమం ద్వారా చదువు నేర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో డీపీఎంలు, ఏపిఎంలు, సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

# 15వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తాం

### - పుల్ల మీనమ్మ బీరయ్య

గజ్వేల్, 06 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 15వ వార్డు పరిధిలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి పుల్ల మీనమ్మ బీరయ్య శుక్రవారం ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రజలను కలుస్తూ, కారు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా పుల్ల మీనమ్మ బీరయ్య మాట్లాడుతూ 15వ వార్డు ప్రజలు తనను నమ్మి కౌన్సిలర్ గా గెలిపిస్తే, వార్డులోని సమస్యలన్నింటినీ పరిష్కరించి, వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ గణనీయంగా అభివృద్ధి చెందిందన్నారు. ప్రతి వార్డులో సీసీ రోడ్లు, ఇంటింటికి నల్లా కనెక్షన్లు, వీధి దీపాలు ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ దేనని గుర్తు చేశారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం కోసం అద్భుతమైన ఆసుపత్రి, గజ్వేల్ మరియు ప్రజ్ఞాపూర్ లో అత్యాధునిక మోడ్రన్ బస్టాండ్లు, ప్రజ్ఞాపూర్ గజ్వేల్ మధ్య నాలుగు వరసల రహదారి సుందరీకరణ వంటివి బీఆర్ఎస్ పాలనలోనే సాధ్యమయ్యాయన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తంగా మారిందని, అభివృద్ధి పూర్తిగా



కుంటుపడిందని విమర్శించారు. ప్రజలు కేసీఆర్ సంక్షేమ పథకాలను గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం, 15వ వార్డు సంక్షేమం కోసం ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, మున్సిపల్ పీఠాన్ని గులాబీమయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, వార్డు ఇన్చార్జి, కార్యకర్తలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులపై దాడులను ఖండిస్తూ

### జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా

### దాడులకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 6(విజన్ ఆంధ్ర): బిఆర్ఎస్ పార్టీ నాయకులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ, దాడికి పాల్పడిన కాంగ్రెస్ పార్టీకి చెందిన వజ్రేష్ యాదవ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ ఎదుట బిఆర్ఎస్ నేతలు భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు బిఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో రాజకీయ ప్రత్యర్థులపై దాడులు చేయడం అత్యంత ఖండనీయమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పెరుగుతున్న ప్రజాదరణను తట్టుకోలేకే ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, జిల్లా, మండల స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ శ్రేణులతో కలిసి పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ఆందోళన చేపట్టిన నేతలు, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి మొదటి ర్యాండమైజేషన్ పూర్తి

### జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

గద్వాల ఫిబ్రవరి 06(విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కోసం మొదటి ర్యాండమైజేషన్ ద్వారా కౌంటింగ్ సిబ్బందిని కేటాయింపును పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. శుక్రవారం ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్ నందు మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి మొదటి ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

జిల్లాలోని గద్వాల్, అలంపూర్, అయిజ, వడ్డేపల్లి మున్సిపాలిటీలలో మొత్తం 76 కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కౌంటింగ్ కేంద్రాలలో విధులు నిర్వర్తించేందుకు 76 మంది సూపర్వైజర్లు, 152 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు కలిపి మొత్తం 228 మంది సిబ్బందిని మొదటి ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ విధుల కోసం అవసరమైన సిబ్బందిని కేటాయించడంతో పాటు అదనంగా 20 శాతం సిబ్బందిని రిజర్వుగా



ఉంచినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ అధికారుల కేటాయింపులో పూర్తి పారదర్శకతను పాటిస్తూ, ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్ ద్వారా ఆన్‌లైన్‌లో ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిప్యూటీ సీఈఓ నాగేంద్రం, ఎన్నికల సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేతు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలి మాచునూరి లక్ష్మీరాజు యాదవ్

నర్సాపూర్ 6ఫిబ్రవరి (విజన్‌ఆంధ్ర) నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మి రాజు యాదవ్ 11వ తేదీ జరిగే మున్సిపల్ ఎన్నికల్లో 5వ వార్డు అక్క చెల్లెలు అన్నదమ్ములు ప్రజలు తనను ఆశీర్వదించాలని 5వ వార్డు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని నర్సాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ 5వ వార్డ్ అభ్యర్థి లక్ష్మీ రాజు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధి చూసి ప్రజలు ఆదరించాలని వారు తెలిపారు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో 5వ వార్డు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని 5వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి లక్ష్మి రాజు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సరస్వతి అంత్య పుష్కరాల పనులు పూర్తి చేయాలి..!

### దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్..!

మహాదేవపూర్ ఫిబ్రవరి 06 (విజన్ ఆంధ్ర) : మే మొదటి వారం వరకు సరస్వతి అంత్య పుష్కరాలకు చేపట్టిన అన్ని పనులు పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. శుక్రవారం కాళేశ్వరంలో దేవాలయం, సరస్వతి ఘాట్, కాళేశ్వరం వంతెన, ముక్తి వనం తదితర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం దేవాలయ ఈఓ కార్యాలయంలో పిఆర్, విద్యుత్తు, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, దేవాదాయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సరస్వతి అంత్య పుష్కరాలు నిర్వహణకు ప్రభుత్వం 30 కోట్ల పనులు చేపట్టినట్లు తెలిపారు. పనులు పూర్తికి నిరంతర పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఇంకా మూడు నెలలు సమయం మాత్రమే ఉన్నందున ప్రాధాన్యత ను గమనించి పనులు పూర్తి చేయాలని తెలిపారు. సరస్వతి ఆది పుష్కరాలకు 40 లక్షల మంది భక్తులు వచ్చారని, అంత్య పుష్కరాలకు దాదాపు 60



లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పనుల పురోగతి పై ప్రతి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. కుదురుపల్లి - బీరసాగర్ రహదారి నిర్మాణానికి అంచనాలు ఇవ్వాలని తెలిపారు. సిరొంచం నుండి గోదావరి ఘాట్ వరకు తాత్కాలిక రహదారి, వాహన పార్కింగ్ ఏర్పాటు కు ప్రతిపాదనలు తయారు చేయాలని తెలిపారు. టెంట్ సిటీ, పార్కింగ్, సరస్వతి ఘాట్, గోదావరి ఘాట్ జనరేటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. మ్యూజియం ఏర్పాటుకు ప్రతి పాదనలు తయారు చేయాలని సూచించారు. దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరణ చేయాలని ఈఓ ను ఆదేశించారు. స్వామి దర్శనానికి భక్తులు రద్దీ లేకుండా క్యూ లైన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పనులు పర్యవేక్షణకు నోడల్ అధికారులను నియమించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అంచనా ప్రతిపాదనల్లో మార్పులు ఉంటే రెండు రోజుల్లో ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. టెండర్ ప్రక్రియ పూర్తి చేసి సత్వరం పనులు ప్రారంభించాలని తెలిపారు. సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ నోడల్ అధికారిగా ఉంటారని తెలి పారు. ఈ సమావేశంలో ఎస్పీ సంకీర్త్, ధార్మిక సలహాదారుడు గోవింద హరి, జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, దేవాదాయ శాఖ ఈఈ దుర్గా ప్రసాద్, పిఆర్ ఇరిగేషన్, ఆర్ అండ్ బి, విద్యుత్ సమాచార శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు దేవాదాయశాఖ సంప్రదాయం ప్రకారం పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు

# సమస్యలపై దృష్టి.. అభివృద్ధే లక్ష్యం

- 17వ వార్డు అభ్యర్థి మడవత్ కృష్ణ నాయక్
- ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి వినతులు
- గెలిస్తే వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ

చేవెళ్ల,ఫిబ్రవరి 06 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి మడవత్ కృష్ణ నాయక్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శుక్రవారం తన మద్దతుదారులు, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు తదితర మౌలిక వసతులపై స్థానికులు ప్రస్తావించిన సమస్యలను గమనించి, వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కృష్ణ నాయక్ మాట్లాడుతూ... కౌన్సిలర్‌గా అవకాశం కల్పిస్తే 17వ వార్డు అభివృద్ధినే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. రోడ్ల నిర్మాణం, అండర్ డ్రైనేజ్ సదుపాయాలు, సీసీ రోడ్లు, వీధి దీపాల ఏర్పాటు వంటి పనులకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతానన్నారు. వార్డులో ఉన్న ప్రతి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కార మార్గాలను అమలు చేస్తానని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తానని చెప్పారు. 200 యూనిట్ల లోపు వినియోగించే గృహాలకు ఉచిత విద్యుత్, రూ.500కే వంటగ్యాస్ సిలిండర్, అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలను ప్రజలకు వివరించారు. రైతులకు రూ.2 లక్షల లోపు రుణాలను ఒకేసారి మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. చేతి గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరిన కృష్ణ నాయక్, ప్రజల సహకారంతో 17వ వార్డును అభివృద్ధిలో ఆదర్శంగా నిలబెడతానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేతకీ ఆలయ చైర్మెన్‌తో దురుసు ప్రవర్తన

- బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలి
- మండల వీరశైవ లింగాయత్ సమాజ్ అధ్యక్షుడు రవిపాటిల్

జహీరాబాద్ ఫిబ్రవరి 06 (విజనఆంధ్ర): ఝరాసంగం దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మెన్ చంద్రశేఖర్‌తో దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఝరాసంగం మండల వీరశైవ లింగాయత్ సమాజ్ అధ్యక్షులు రవిపాటిల్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆలయంలో కొంతమంది అనధికారిక పూజారులు ఆలయ నిబంధనలు పాటించకుండా భక్తులతో పూజలు నిర్వహించి డబ్బులు వసూలు చేస్తున్నారన్న విషయాన్ని భక్తులు చైర్మెన్ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఈ అంశంపై చైర్మెన్ ఆరా తీస్తుండగా ఓ అనధికారిక పూజారి అడ్డగోలుగా మాట్లాడుతూ దురుసుగా ప్రవర్తించడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఆలయ ఈవో సమక్షంలోనే ఇలాంటి ఘటన జరిగినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా హాస్యాస్పదమని విమర్శించారు. ఇకపై ఆలయంలో జరిగే ప్రతి పూజ తప్పనిసరిగా రసీదు రూపంలోనే జరగాలని రవిపాటిల్ స్పష్టం చేశారు. సంబంధిత ఎండోమెంట్ అధికారులు తక్షణమే విచారణ చేపట్టి తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే వీరశైవ లింగాయత్ సమాజ్ సహించదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆంధ్ర సంతోష్, కేతకీ ఆలయ పాలక మండలి సభ్యులు మల్లికార్జున్ పాటిల్, శివకుమార్, రాజు, బస్వారాజ్, రుద్రప్ప, బస్వరాజ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కావాలంటే నానో యూరియాకొనాల్సిందే...

- రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ముంతాజ్ ట్రేడర్స్
- భాజపా మండల అధ్యక్షులు పెద్ది జగపతిబాబు

వాజేడు,ఫిబ్రవరి6(విజన్ ఆంధ్ర): యూరియా కావాలంటే.. నానో యూరియా కొనాల్సిందే.. అని ధర్మవరం గ్రామంలో ముంతాజ్ ట్రేడర్స్ షాప్ యజమాని రైతులపై ఒత్తిడి తెస్తున్నారని భాజపా మండల అధ్యక్షులు పెద్ది జగపతిబాబు శుక్రవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. 350 రూపాయల యూరియా బస్తా.. కోసం 600 రూపాయల నానో యూరియా కొనాలని రైతులను ఇబ్బంది పెట్టడం ఏంటని ప్రశ్నించారు. నానో యూరియా కొనకపోతే యూరియా బస్తా ఇవ్వమని ముంతాజ్ ట్రేడర్స్ యజమాని తెగేసి చెబుతున్నారన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజనులను ఆసరాగా చేసుకుని అధిక ధరలకు పురుగుమందులు విక్రయిస్తున్నారని ఆరోపించారు. యూరియా అందుబాటులో ఉన్న కృత్రిమ కొరత సృష్టించి, యూరియా బస్తా టార్గెట్ గా చేసుకొని, ఇతర పురుగు మందులను రైతులకు ఒత్తిడితో అంటగడుతూ..గిరిజన,పేద రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని జగపతి పేర్కొన్నారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు స్పందించి, అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్న వ్యాపారస్తుల లైసెన్సులను రద్దుచేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే భాజపా పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి జరుగుతుందని హెచ్చరించారు

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

కాగజ్ నగర్ ఫిబ్రవరి 06(విజన్ ఆంధ్ర): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం పార్డి గ్రామం లో 4 గ్రామాల క్రికెట్ టోర్నమెంట్ కౌటాల ఎస్ ఐ చంద్రశేఖర్ తో కలిసి, పార్డి గ్రామ సర్పంచ్ మడావి చందు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఆన్లైన్ ల గేమ్ ల కంటే ఇటువంటి టోర్నమెంట్ నిర్వహించుకోవాలని ఇటువంటి క్రీడల వల్ల మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు సత్తయ్య,సంతోష్, అనిల్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మోతిరాం, సత్యన్న,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాల నాయకుల కిడ్నాప్ ఘటన దారుణం

- మోహన్ బాబు యూనివర్సిటీలో అక్రమాలపై దర్యాప్తు జరపాలి
- ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కమిటీ అధ్వర్యంలో దిష్టి బొమ్మ దహనం

బోడుప్పల్,ఫిబ్రవరి 06(విజన్ ఆంధ్ర) : మోహన్ బాబు యూనివర్సిటీలో విద్యార్థుల నుంచి సుమారు రూ.26 కోట్ల మేర అక్రమంగా వసూలు జరిగిందని ఆరోపిస్తూ, దీనిపై ఫిర్యాదు చేసి నిరసన తెలిపేందుకు వెళ్తున్న సమయంలో ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా కార్యదర్శి అక్బర్, జిల్లా ఉపాధ్యక్షుడు వినోద్ ను కిడ్నాప్ చేసిన ఘటనను స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) తీవ్రంగా ఖండిస్తోందోని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అవినాష్ అన్నారు.మోహన్ బాబు యూనివర్సిటీ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం బోడుప్పల్ సర్కిల్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఎస్ఎఫ్ఐ మేడిపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు అవినాష్,ప్రధాన కార్యదర్శి కార్తిక్ మాట్లాడుతూ మోహన్ బాబు యూనివర్సిటీలో విద్యార్థుల నుంచి అక్రమంగా రూ.26 కోట్ల వరకు వసూలు చేశారని తెలిపారు. ఈ దోపిడీపై ఫిర్యాదు చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిరసన తెలియజేయడానికి ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా కమిటీ వెళ్తున్న సమయంలోనే ఈ కిడ్నాప్ సంఘటన చోటుచేసుకుందని అన్నారు. విద్యార్థి నాయకులపై జరిగిన ఈ దాడి ప్రజాస్వామ్య వ్యవస్థపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు.ఈ సందర్భంగా ఈ ఘటనకు బాధ్యుడిగా నటుడు మోహన్ బాబుని పేర్కొంటూ ఆయన బొమ్మను దహనం చేశారు. ఈ కిడ్నాప్ కు పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, విద్యార్థి నాయకులకు న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. అలాగే, విద్యార్థి నాయకులను సురక్షితంగా రక్షించిన ఆంధ్రప్రదేశ్ పోలీసులకు ఎస్ఎఫ్ఐ కృతజ్ఞతలు తెలియజేస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.ప్రజాస్వామ్య దేశంలో విద్యార్థి నాయకులు ప్రశ్నలు లేవనెత్తినందుకు వారిపై అపహరణలు, బెదిరింపులు చేయడం అసలు సహించదగినది కాదని ఎస్ఎఫ్ఐ స్పష్టం చేసింది. ఇకపై విద్యార్థి నాయకులపై ఎలాంటి దాడులు జరగకూడదని హెచ్చరించింది. అదేవిధంగా, ప్రైవేట్ యూనివర్సిటీల అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, విద్యార్థులపై దోపిడీ జరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన నియంత్రణలు అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమం లో మేడిపల్లి మండల ఎస్ఎఫ్ఐ అధ్యక్ష,కార్యదర్శులు సాత్విక్,కౌశిక్, జిల్లా కమిటీ సభ్యులు బి.సాయి చరణ్ మరియు మండల్ కమిటీ సభ్యులు మనీష్, ప్రశాంత్, అరుణ్, భారత్,హేమంత్,విష్ణు,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# విబిఎస్ఏ బిల్లును ఉపసంహరించుకోవాలి

ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ.అన్వర్

బోడుప్పల్,ఫిబ్రవరి06(విజన్ ఆంధ్ర) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విక్షిత్ భారత్ శిక్షా అధిష్టాన్ బిల్ – 2025 ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఈ బిల్ ద్వారా ఉన్నత విద్యా వ్యవస్థ యొక్క లౌకిక, శాస్త్రీయ స్వభావం దెబ్బతింటుందని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎండీ. అన్వర్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి పిలుపులో భాగంగా శుక్రవారం నాడు ఉప్పల్ డిపో వద్ద మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎండీ. అన్వర్ మాట్లాడుతూ. విబిఎస్ఏ బిల్ ద్వారా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వంటి సంస్థలను రద్దు చేసి, పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో ఒకే కమిషన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రాలు, విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిని నాశనం చేస్తుందని,విద్యను ప్రజాహిత సేవగా కాకుండా ప్రైవేట్ వస్తువుగా మార్చే నయా–ఉదారవాద విధానంలో భాగమని విమర్శించారు. ఆర్ఎస్ఎస్ అజెండాను విద్యా రంగంలో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉన్న కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో తమ భావజాలాన్ని బలవంతంగా రుద్దుతూ విద్యార్థుల మధ్యన చీలికలు తెచ్చి వారి పబ్బం గడుపుకుంటున్నారు. బిల్లును విద్యారంగంలో అమలు చేయడం ద్వారా ఎస్సి, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ విద్యార్థులకు రిజర్వేషన్లు, స్కాలర్షిప్లు, సమాన అవకాశాల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. విద్యలో సామాజిక న్యాయం జరగాలంటే, పేద, వెనుకబడిన విద్యార్థులకు విద్య అందుబాటులో ఉండాలంటే బిల్లును వెంటనే ఆపాలి. విద్య అనేది అందరికీ అందుబాటులో ఉండాలి కానీ కొందరికి కాదు అనే విషయం కేంద్ర ప్రభుత్వం గుర్తించుకోవాలి. కావున VBSA బిల్లును వెనక్కి తీసుకోకపోతే విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులను సమీకరించి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు అరవింద్, శ్రీహరి, శ్రీకాంత్, వంశీ, నాగరాజు, గణేష్, మధు, చందు పాల్గొన్నారు.

# గరిడేపల్లి మండలంలో పేకాట స్థావరంపై దాడి

గరిడేపల్లి, ఫిబ్రవరి 6 విజన్ ఆంధ్ర: మండల పరిధిలోని సర్వారం గుట్టల ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి చేశారు. నమ్మదగిన సమాచారం మేరకు స్పెషల్ బ్రాంచ్ అధికారులు ఈ దాడి నిర్వహించారు.

ముఖ్య అంశాలు:పరారీలో ఆరుగురు: పేకాట ఆడుతున్న మొత్తం 9 మందిలో, పోలీసులను చూడగానే ఆరుగురు వ్యక్తులు అక్కడి నుండి తప్పించుకున్నారు.

ముగ్గురి అరెస్ట్: పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరించి ముగ్గురు వ్యక్తులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

వాహనాల స్వాధీనం:

ఘటనా స్థలంలో ఉన్న ఆరు బైకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

ESTD : 1999

# విజన్ ఆంధ్ర


తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి వరంగల్ జిల్లా

శనివారం,ఫిబ్రవరి 7 - 2025







# విధులు సమర్థవంతంగా నిర్వహించాలి..

- జిల్లా కలెక్టర్ , రిటర్నింగ్ అధికారి సత్యశారద



2లో

## నిబంధనలకు అనుగుణంగా..

## విధులు నిర్వర్తించాలి ..



-నర్సంపేటలో కలెక్టర్ సత్యశారద

2లో

## సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్‌పై ..

## అవగాహన అవసరం ..

-మేయర్ గుండు సుధారాణి

-సర్వీస్ మోడ్‌లో పని చేయాలి

-ఆస్కీ వలంటరీ బృందం చే సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్‌పై అవగాహన



2లో

# ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి

## కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సత్య శారద

**వరంగల్ , ఫిబ్రవరి 6 ( విజన్ ఆంధ్ర ):** వర్ధన్నపేట రైతు వేదికలో శుక్రవారం మున్సిపల్ ఎన్నికల పీఓ,ఏపీఓలకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరైనారు. మున్సిపల్ ఎన్నికల విధులను పీఓ, ఏపీఓలు సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద అన్నారు.

మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పారదర్శకంగా, స్వేచ్ఛాయుతంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేందుకు ప్రిసైడింగ్ అధికారుల పాత్ర చాలా కీలకమైనదన్నారు.

ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఇచ్చే మెటీరియల్, బ్యాలెట్ బాక్స్ ల సీలింగ్ ప్రిసైడింగ్ అధికారుల డైరీ, బ్యాలెట్ పేపర్ అకౌంట్ ఏజెంట్ల సమక్షంలోనే బ్యాలెట్ బాక్సులను తెరవడం, తర్వాత ఉదయం 7 గంటలకు పోలింగ్ స్టార్ట్ చేయడం తదితర అంశాలపై కలెక్టర్ పీఓ, ఏపీఓలకు వివరించారు.

పోలింగ్ సామాగ్రి స్వీకరణ నుండి పోలింగ్ ముగిసే వరకు ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటర్లకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడంతోపాటు అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనలను





పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ మొత్తం నిష్పక్షపాతంగా జరగాలని తెలిపారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతం టీ పోల్ లో అప్‌లోడ్ చేయాలని, పోలింగ్ కేంద్రంలోకి వాటర్ బాటిళ్లు, బ్యాగ్, మొబైల్, ఇంక్ ప్యాడ్ వంటివి అనుమతించవద్దని అన్నారు. 100 మీటర్ల అవతల వెహికల్స్ పార్కింగ్ చేసుకోవాలని, పోలింగ్ కేంద్రం వద్ద మెడికల్ టీమ్స్, వీల్ చైర్, అంగన్‌వాడీల సహాయకులు ఉంటారని తెలిపారు. అనంతరం మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ నిర్వహణ కలెక్టర్ పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ఎన్నికల నిర్వహణకు వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సీల్స్, బ్యాలెట్ పేపర్లు తదితర ఎన్నికల సామగ్రిని కూడా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల సామగ్రి భద్రత, సరైన నిల్వ, రవాణా ప్రక్రియలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, తహసీల్దార్ విజయ్, మునిసిపల్ కమిషనర్ సుదీర్ కుమార్, మాస్టర్ ట్రైనర్లు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

## కలెక్టర్ సత్యశారద

**వరంగల్ జిల్లా/నర్సంపేట ఫిబ్రవరి06(విజన్ ఆంధ్ర) :** నర్సంపేట జెడ్పి సెకండరీ స్కూల్‌లో మునిసిపల్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం పీఓలు, ఏపీఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి బాధ్యతతో, నిబంధ నలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ నిర్వహణలో పారదర్శకత, సమర్థత ఎంతో కీలకమని, చిన్న పొరపాటు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు.

శిక్షణ అనంతరం నర్సంపేటముని సిపల్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణకు వినియోగించే ఎన్నికల సామగ్రిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బ్యాలెట్ బాక్సులు, సీల్స్, బ్యాలెట్ పేపర్లు, రిజిస్టర్లు తదితర సామగ్రి సరైన సంఖ్యలో, సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు



సూచించారు.అదేవిధంగా మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు అందించాలని, ప్రక్రియ నిబంధనల ప్రకారం, సమర్థంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి అధికారి పూర్తిస్థాయి అవగాహనతో పని చేయాలని, ఎలక్షన్ కమిషన్ మార్గద౪ర్శకాలను కచ్చితంగా పాటిం చాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ సంద ర్భంగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న పీఎం శ్రీ జెడ్పి సెకండరీ స్కూల్ (గ్రూూ) పరిసరాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రాధానోపాధ్యులు తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టి పాఠ శాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, మునిసిపల్ కమిషనర్ భాస్కర్, తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి, ఎన్నికల అధికారులు, మునిసిపల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, పీఓలు, ఏపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ పై అవగాహన



**వరంగల్,టౌన్,ఫిబ్రవరి06 (విజన్ ఆంధ్ర) :** సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ పై ప్రజలకు అవగాహన అవసరం అని నగర మేయర్ గుందు సుధారాణి అభిప్రాయపడ్డారు. శుక్రవారం సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ పై అవగాహన కలిగించడానికి బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కీ) ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ బల్దియా ఆధ్వర్యం లో ఆస్కీ వారి సహకారం తో సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కలిగించడానికి ఆస్కీ నుండి 6గురు సభ్యుల వాలంటరీ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వీరు నగర పరిధి లోని అపార్ట్మెంట్ అసోసియేషన్స్ పాఠశాలలు హాస్పిటల్ లలో అవగాహన కలిగిస్తూ డీ స్లడ్జింగ్ (సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ ప్రక్రియ) నిర్వహించడానికి సహకారం అందిస్తారని సర్వీస్ డెలివరీ మోడ్ లో పనిచేయాలని ఇందుకోసం చట్టం సూచించిన విధంగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒక్కసారి సెప్టిక్ ట్యాంక్ ను ఖచ్చితంగా క్లీనింగ్ చేయించుకోవాలని దీనివల్ల ప్రజారోగ్య సంరక్షణతో పాటు పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టడం, నీటి వనరులు కలుషితం కాకుండా చూడడం వల్ల ప్రజారోగ్యం మెరుగుపడుతుందని ఇందుకోసం సి.పి. హెచ్ ఓ సేప్టేజ్ మేనేజ్మెంట్ చట్టం 2013, పర్యావరణ పరిర క్షణ చట్టం 1986లో పాటు సంబందిత మున్సిపల్ చట్టాలు, ప్రొహిబిషన్ అండ్ ఎంప్లాయ్మెంట్ స్కా వెంజింగ్ రిహాబిలిటేషన్ యాక్ట్ 2013 నిబంధనల మేరకు సెప్టిక్ ట్యాంకుల క్లీనింగ్ జరగాలని, మను షులచే ప్రత్యక్షం గా మల వ్యర్థాల నిర్మూలన ను ప్రభుత్వం నిషేధించిందని బల్దియా అనుమతులు జారీ చేసిన మెకనైజేడ్ సెప్టిక్ ట్యాంక్ లను వినియోగిస్తూ లైసెన్స్ లు జారీ చేసిన ఆపరేటర్ ద్వారా మాత్రమే మల వ్యర్థాల సేకరణ జరుగుతుందని ఇందుకు సంబంధించి మునిసిపల్ కార్పొరేషన్ 14420 అనే టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేసి అట్టి నంబర్ కు ఫోన్ చేయడం ద్వారా వారే వచ్చి మాలవ్యర్థాలను సేకరిస్తారని, మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ ఓ డా.రా. జారెడ్డి, ఎంహెచ్ ఓ డా.రాజేష్, ఆస్కీ ప్రతినిధులు రాజ్ మోహన్, కిరణ్, వెంకటరమణ చిన్నప రెడ్డి, సాయి ప్రకాష్ పాల్గొన్నారు.

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక



# 2వ, 3వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

## వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల లో ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట,ఫిబ్రవరి6(విజన్ ఆంధ్ర) :** మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భుక్య ప్రమీల , బాబులాల్ 3వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ అఫ్సర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు విస్తృతంగా ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే నాగరాజు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సామాన్యుల పక్షాన నిలబడి పనిచేస్తోందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన అందించడమే పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అనంతరం స్థానిక టీ షాప్ వద్దకు వెళ్లిన ఎమ్మెల్యే నాగరాజు , అక్కడి యజమానిని సాదరంగా పలకరించి, స్వయంగా టీ, తయారు చేసి పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు పంపిణీ చేస్తూ వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు. ఒక ఎమ్మెల్యే అయినప్పటికీ సాధారణ కార్యకర్తలా ప్రజల మధ్య తిరుగుతూ, ప్రజలతో మమేకమై ప్రచారం చేయడం స్థానిక ప్రజల్లో విశేష ఆదరణను పొందింది. ఈ కార్యక్రమం ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై మరింత విశ్వాసాన్ని పెంచింది. ఈ కార్యక్రమంలో 2వ వార్డు ఇంచార్జీ జన్ను అనిల్ కుమార్, 2వ, 3వ వార్డు నాయకులు రైతు



రాజు, కరాటే ప్రభాకర్, జన్ను అరుణాకర్‌లతో పాటు పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచారం జరిగిందంటూ సోషల్ మీడియాలో కథనాలు

### స్పందించిన జాతీయ మహిళా కమిషన్

### ములుగుకు చేరి విచారణ జరుపుతున్న కమిషన్ సభ్యులు

**వరంగల్ /ములుగు ఫిబ్రవరి06(విజన్ ఆంధ్ర) :** కలెక్టర్, ఎస్పీలతో సమావేశం మేడారంలో జరిగిన సంఘటనపై విచారణ ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క- సారలమ్మమహాజాతర సందర్భంగా ఓ మైనర్ బాలికపై అత్యాచారం జరిగిందంటూ సోషల్ మీడియాలో రెండు రోజులు గా వచ్చిన కథనాలను సుమోటోగా తీసుకున్న జాతీయ మహిళా కమిషన్ అందుకు విచారణ చేపట్టింది.

గురువారం విచారణ కమిటీ సభ్యులు డెలినా ఖోంగ్డ్, కాంచన్ఖట్టర్ తదితరులు ఢిల్లీ నుంచి ములుగుకు వచ్చి కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ లతో ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు.

13ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం జరిగిందనే విషయం నిజమా కాదా..? ఒకవేళ నిజం కానట్లయితే సోషల్ మీడియాలో వచ్చిన కథనాలపై ఎందుకు స్పందించలేదు.?



బాలిక ఎవరు..?ఎందుకుదాడి జరిగింది..? అందుకు ఎవరైనా కారణమైతే వారిని అదుపులోకి తీసుకున్నారా..? అనే విషయాలపై కూలంకుషంగా చర్చించినట్లుతెలుస్తోంది.. అదేవిధంగా మేడారం వెళ్లి అక్కడ కూడా విచారణచే యనున్నట్లు సమాచారం. కాగా, జాతీయ మహిళా కమిషన్ విచారణతో ఈ విషయం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అసలు బాలికపై అత్యాచారం జరిగిందా.? ఒకవేళ జరిగితే పోలీసులుకట్టుకథ అల్లారా..? జరగకుంటే జాతీయ మహిళా కమిషన్ ఎందుకుసీరియస్ గా తీసుకుంది అనే విషయాలు జిల్లాలో హాట్ టాపిక్ గా నిలిచాయి. ఏదేమైనా మేడారంలో జరిగిన సంఘటనపై ఢిల్లీ స్థాయిలో చర్చ జరగడం స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది.

## మూడో వార్డు ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి



**వరంగల్ /వర్ధన్నపేట.ఫిబ్రవరి06(విజన్ ఆంధ్ర) :** వర్ధన్నపేట, ఆంధ్రప్రభ : మండల కేంద్రంలో మున్సిపల్ ఎలక్షన్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన మూడో వార్డు అభ్యర్థి గుజ్జ వీర రాఘవరావు గెలుపు కోసం వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరూరి రమేష్ ఓటర్లతో మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ హయాంలో చేసిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట మున్సిపాలిటీ పై బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయం

### జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి06(విజన్ ఆంధ్ర) :** వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా బిజెపి పట్టణ కార్యాలయంలో ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ, వార్డుల వారీగా జోనల్ ఇన్చార్జిల, ప్రభారులతో కలిసి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రచార కార్యక్రమాలతో పాటు ఇతర కీలక అంశాలపై చర్చించి, గడపగడపకి మరింత ప్రచార జోరును పెంచి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అభ్యర్థులకు ఎన్నికల ప్రభారులకు దిశానిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, వన్నాల శ్రీరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి



బన్న ప్రభాకర్, ఎన్నికల ప్రభారి గుజ్జ సత్యనారాయణ, వన్నాల వెంకటరమణ, కో కన్వీనర్లు మల్లాడి తిరుపతిరెడ్డి, ముత్తిరెడ్డి కేశవరెడ్డి, రాయబారపు కుమారస్వామి, గజ్జెల శ్రీరాములు మరియు జోనల్ ఇన్చార్జులు, వార్డుల ఇన్చార్జీలు, బిజెపి అభ్యర్థులు పాల్గొన్నారు.

## 5వ వార్డులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న వన్నాల వెంకటరమణ

**వర్ధన్నపేట, ఫిబ్రవరి 6 ( విజన్ ఆంధ్ర ) :** వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ శుక్రవారం 5వ వార్డు బీజేపీ అభ్యర్థి సపవాత్ రజిత గెలుపు కొరకై ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఓటర్లను బీజేపీ పార్టీకి ఓటు వెయ్యాలని అభ్యర్థించినారు.



ఈ ఎన్నికల ప్రచారం వారితో పాటు మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్ , జిల్లా అధ్యక్షుడు గంటా రవి , జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్ , ఎన్నికల ఇంచార్జి సత్యనారాయణ , జిల్లా కార్యదర్శి శ్రీ రాయపురపు కుమార స్వామి , రాష్ట్ర ఎస్సీ మోర్చ నాయకులు మడసి రాజు , గాడిపల్లి రాజేశ్వర రావు, జిల్లా నాయకులు జడ సతీష్ , మహేందర్ రెడ్డి , దండు కిషన్ , మహేందర్ పటేల్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శ



**పర్వతగిరి, ఫిబ్రవరి 6 ( విజన్ ఆంధ్ర ) :** పర్వతగిరి మండల కేంద్రంలో ఇటీవల మరణించిన మాజీ గ్రామ రెవెన్యూ అధికారి బొట్ల కనకరాజు మరియు మాజీ వార్డు సభ్యులు బొట్ల యాకయ్య కుటుంబాలను బిఆర్ఎస్ జిల్లా నాయకులు, జడ్పిటిసి మండల మేడిశెట్టి రాములు సందర్శించి పరామర్శించారు. కుటుంబ సభ్యులను మనోధైర్యంగా ఉండాలని ఆయన కోరారు వారి వెంట మాజీ వైస్ ఎంపీపీ జూలపల్లి గంగాధర్ రావు మాజీ ఫ్యాక్స్ వైస్ చైర్మన్ నవీన్,కిసాన్ సెల్ మండల కాంగ్రెస్ నాయకులు జూలపెల్లి సురేందర్ రావు, మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర కాంగ్రెస్ నాయకులు బొట్ల కనకరాజు బోట్ల కుమారస్వామి టిఆర్ఎస్ నాయకులు గోని సంపత్ కంటేం ఏకాంతం , నాయకులు కంటేం సుధాకర్ , డాక్టర్ శ్రీనివాస్ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్మయ్య , కాంటెస్టెంట్ సర్పంచ్ సింగార రమేష్ ,కొండ వెంకటేశ్వర్లు,అదొండ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో ఎన్నికల వ్యూహాలపై కీలక చర్చ



**వరంగల్/నర్సంపేట ఫిబ్రవరి06(విజన్ ఆంధ్ర) :** భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిలర్లుగా పోటీ చేస్తున్న అభ్యర్థులతో మరియు ఎన్నికల జోనల్ ఇన్చార్జిలు, ప్రభారీలతో కీలక సమావేశం నిర్వహించిన జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ అభ్యర్థులను ఒకే వేదికపై సమీకరించి ఎన్నికల పోరాటానికి గెలుపే లక్ష్యంతో ఈ సమావేశం నిర్వహించారు ప్రజలతో నేరుగా మమేకమయ్యే విధానం ఇంటింటి ప్రచారం సోషల్ మీడియా ప్రచారం,యువత, మహిళలు, కార్మిక వర్గాలను ఆకర్షించే కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే విధానంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ప్రభారి శ్రీమతి రావు పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జిల్లా ఎన్నికలకు కో కన్వీనర్ కంభంపాటి పుల్లారావు, జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్, జిల్లా కార్యదర్శులు గోకే వెంకటేష్, రాధాకృష్ణ, రాష్ట్ర నాయకులు బైరి మురళీకృష్ణ, పొట్టి శ్రీనివాస్ గుప్తా, కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకల రఘునారెడ్డి మరియు ఎన్నికల జోనల్ ఇన్చార్జిలు, ప్రభారీలు పాల్గొన్నారు.

# పేదలకు సొంతింటిని నిర్మించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు...

తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దుతాం

4వ వార్డు అభ్యర్థి నునావత్ కమిలి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు





**వర్ధన్నపేట ఫిబ్రవరి06(విజన్ ఆంధ్ర) :** వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి నునావత్ కమిలి – భీమా నాయక్ పార్టీ శ్రేణులతో కలిసి తాళ్లకుంట తండా, బండ తండా, భవానికుంట తండా లో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఇంటింటి ప్రచారం నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
తొలుత గిరిజన మహిళామణులు వారి సాంప్రదాయం ప్రకారం గిరిజన నృత్యాలతో అభిమాన నాయకుడిని ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..వర్ధన్నపేట మున్సిపాలిటీని రంగాలుగా అభివృద్ధి చేయడమే నా ప్రధాన రక్షమని తెలియజేస్తూ నియోజకవర్గంలోని ఐనవోలు, పర్వతగిరి, హాసన్పర్తి కేంద్రాలలో గెస్ట్ హౌస్‌లు లేవని, అలాంటి భవనాలు నిర్మించుకోవాల్సిన అవసరం కూడా తనకు లేదని తెలిపారు. పేద ప్రజలకు సొంత ఇళ్లు కల్పించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్లను తీసుకువచ్చానని, సొంత భవనాలు నిర్మించుకోవడం లేదా భూములు కబ్జా చేయడం తన అలవాటు కాదని స్పష్టం చేశారు.
నియోజకవర్గ అభివృద్ధి కోసం మొత్తం 294 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోనే 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి, సబ్ జైల్, మునిఫ్ కోర్టు, మినీ స్టేడియం వంటి కీలక నిర్మాణాలు చేపడుతున్నామని వెల్లడించారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయ్యాక ప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, న్యాయ సదుపాయాలు మరింత అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జులు బానోతు సింగిలాల్, మెరుగు రాజేష్, వీసం సురేందర్ రెడ్డి, స్థానిక నాయకులు తండా వాసులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట మున్సిపాలిటీ పై బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయం

-బిజెపి అభ్యర్థులను గెలిపిద్దాం..

-వర్ధన్నపేట మున్సిపాలిటీని అభివృద్ధి చేద్దాం...

-జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్




**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి06(విజన్ ఆంధ్ర) :** వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా బిజెపి పట్టణ కార్యాలయంలో ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ, వార్డుల వారీగా జోనల్ ఇన్చార్జిల, ప్రభారులతో కలిసి సమావేశం నిర్వహించిన జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రచార కార్యక్రమాలతో పాటు ఇతర కీలక అంశాలపై చర్చించి, గడపగడపకి మరింత ప్రచార జోరును పెంచి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అభ్యర్థులకు ఎన్నికల ప్రభారులకు దిశానిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, వన్నాల శ్రీరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, ఎన్నికల ప్రభారి గుజ్జ సత్యనారాయణ, వన్నాల వెంకటరమణ, కో కన్వీనర్లు మల్లాడి తిరుపతిరెడ్డి, ముత్తిరెడ్డి కేశవరెడ్డి, రాయబారపు కుమారస్వామి, గజ్జెల శ్రీరాములు మరియు జోనల్ ఇన్చార్జులు, వార్డుల ఇన్చార్జీలు, బిజెపి అభ్యర్థులు పాల్గొన్నారు.

# మేడారం సమ్మక్క సారలమ్మ హుండీల లెక్కింపు

రెండో రోజు ఆదాయం రూ.3.54 కోట్లు

రెండో రోజు 160 హుండీల లెక్కింపు

**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి06(విజన్ ఆంధ్ర) :** మేడారం మహాజాతర హుండీల లెక్కింపు రెండో రోజు 3,54,25,200 ఆదాయం వచ్చినట్లు మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఈవో ప్రకటించారు. అలాగే హనుమకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో గురువారం జాతర హుండీలు లెక్కింపు ప్రారంభించారు. మొదటి రోజు 125 హుండీలు లెక్కించగా.. .2,49,65,000 ఆదాయం వచ్చింది మొత్తం 285 హుండీలు లెక్కించగా.. 6.04,53,636 వచ్చినట్లు తెలిపారు.



## 4వ వార్డు అభ్యర్థి సునావత్ కమిలి

## గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు



**వర్ధన్నపేట, ఫిబ్రవరి 6 ( విజన్ ఆంధ్ర ):** వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సునావత్ కమిలి – భీమా నాయక్ పార్టీ శ్రేణులతో కలిసి తాళ్లకుంట తండా, బండ తండా, భవానికుంట తండా లో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఇంటింటి ప్రచారం నిర్వహించినారు.తొలుత గిరిజన మహిళామణులు వారి సాంప్రదాయం ప్రకారం గిరిజన నృత్యాలతో అభిమాన నాయకుడిని ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట మున్సిపాలిటీని రంగాలుగా అభివృద్ధి చేయడమే నా ప్రధాన రక్షమని తెలియజేస్తూ నియోజకవర్గంలోని ఐనవోలు, పర్వతగిరి, మ కేంద్రాలలో గెస్ట్ హౌస్‌లు లేవని, అలాంటి భవనాలు నిర్మించుకోవాల్సిన అవసరం కూడా తనకు లేదని తెలిపారు. పేద ప్రజలకు సొంత ఇళ్లు కల్పించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్లను తీసుకువచ్చానని, సొంత భవనాలు నిర్మించుకోవడం లేదా భూములు కబ్జా చేయడం తన అలవాటు కాదని స్పష్టం చేశారు.

తండాల్లోని యువత కోసం మినీ స్టేడియం నిర్మాణాన్ని తలపెట్టామని, యువతకు క్రీడా అవకాశాలు పెంచడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతానని ఎమ్మెల్యే నాగరాజు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఇన్చార్జులు బానోతు సింగిలాల్, మెరుగు రాజేష్, వీసం సురేందర్ రెడ్డి, స్థానిక నాయకులు తండా వాసులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హామీలతో మోసం చెసిన కాంగ్రెస్ కు బుద్ది చెప్పండి

### వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్



**వర్ధన్నపేట, ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర) :** వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు అరూరి రమేష్ 03వ వార్డ్ అభ్యర్థి గుజ్జ వీరరాఘవ రావు కారు గుర్తుకు ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేసినారు. మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ... టిఆర్ఎస్ పార్టీ బలపర్చిన గుజ్జ వీర రాఘవరావు ( వీరన్న )కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మూడో వార్డులో గడపగడపకు తిరిగి ప్రచారం చేయడంలో అభ్యర్థి గుజ్జ వీర రాఘవరావు (వీరన్న)తో పాటు ఈ కాలనీ పెద్దలు మహిళలు యువకులు పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మరి వీరన్న నిస్వార్ధపరుడు ప్రజలకు సేవ చేసే మనస్తత్వం ఉన్న నాయకుడు ఆపద, సంపద అంటే మరి అందుబాటులో ఉండి ముందుకు వచ్చే మనిషి మరి గుజ్జ వీరన్న కు అవకాశం వచ్చింది మేము తప్పకుండా గెలిపించుకుంటాం బిడ్డ అని నాతో చెప్పడం జరుగుతుందని మరి గతంలో మీరు శాసనసభ్యులుగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి ఇక్కడ ఉన్నది కేసీఆర్ నాయకత్వంలో చేసిన అభివృద్ధి ఇక్కడ కనబడుతుంది మరి కెసిఆర్ అందించిన సంక్షేమ ఫలాలే మా ముందు కనిపిస్తున్నాయి.

తప్పకుండా కేసీఆర్ బలపరిచిన అభ్యర్థి గుజ్జ వీర రాఘవరావు ( వీరన్న )కార్ గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తాం అని ఏ గడపకు వెళ్ళి నా ఒక్కొక్క వాడ తిరుగుతుంటే ఏ గల్లికి వెళ్లిన ఏ గడపకు వెళ్ళినా స్వాగతం పలికి వీరన్న కు తిలకం దిద్ది బిడ్డ మేము ఉన్నాం మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలి మళ్లీ కేసిఆర్ రావాలి ఈ మోసం చేసిన బ్రోకర్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోవాలి మరి సంక్షేమ ఫలాలు డబ్బులు ఇస్తామని మమ్మల్ని మోసం చేసిన కాంగ్రెస్ పోవాలని మా మహిళలు బాధ పడుతున్నారు. ఈ రాష్ట్రంలో పదేండ్ల కేసీఆర్ గారి పాలన చూశారు. ఈ రెండేళ్ల కాంగ్రెస్ పాలనచూస్తున్నారు.

కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండేదని అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు గ్రహించారు.రూ. 200 ఉన్న పెన్షన్ రూ. 2000 చేసింది కేసీఆర్. రేవంత్ రెడ్డి రూ. 4000 ఇస్తానని చెప్పి మోసం చేశాడు. ఈ 24 నెలల్లో ఒక్కో అవ్వతాతకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 52,000 బాకీ పడింది. ఉన్న కేసీఆర్ కిట్ బంద్ పెట్టాడు. కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తానని ఆశపెట్టి.. కేసీఆర్ ఇచ్చే లక్ష రూపాయల చెక్కును కూడా నెలల తరబడి ఆపుతున్నాడు. కేసీఆర్ రాకముందు వర్ధన్నపేటలో పవర్ హాలిడేస్ ఉండేవి. కేసీఆర్ వచ్చాక 24 గంటల కరెంట్ ఇవ్వడంతో.. వర్ధన్నపేట లో వర్షకాలం, యాసంగి పంటలు పండించుకొని నాలుగు రూపాయలు సంపాదించుకున్నారు.

ఇప్పుడు మళ్ళీ కరెంట్ కోతలు మొదలయ్యాయి. ఫ్రీ బస్సు అని చెప్పి ఆటో వాళ్ళ పొట్ట కొట్టారు, మగోళ్లకు డబల్ టికెట్ రేట్లు పెట్టి బాదుతున్నారు. కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన మహనీయుడు. అలాంటి పెద్దమనిషిని పట్టుకుని రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడు.

అసెంబ్లీలో పెన్షన్ ఎప్పుడు ఇస్తావ్ అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే లు అడిగితే.. నీ లాగుల తొండలు తీస్తా అంటాడు. మహిళలకు 2500 అడిగితే పేగులు తీసి మెడలో వేసుకుంటా అంటాడు. తులం బంగారం ఏది అని అడిగితే గుడ్లు పీకి గోటీలు ఆడుతా అంటాడు. మనకు అన్నం పెట్టిన కేసీఆర్ ని గుర్తు చేసుకోవాలి. వర్ధన్నపేట అభివృద్ధి కొనసాగాలన్నా, పేదల సంక్షేమ పథకాలు మళ్ళీ రావాలన్నా కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి. మనల్ని మోసం చేసిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పండని మాజీ ఎమ్మెల్యే వర్ధన్నపేట ఓటరు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు మాజీ మండల అధ్యక్షుడు రంగు కుమార్ వార్డు సభ్యులు తుంగ రాజు, ఇస్లావత్ హరీష్, కోప్పు రాజు, బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు చింతల శ్రీనివాస్, రైతు విభాగం అధ్యక్షుడు వెంకటరాజు, యూత్ మండల అధ్యక్షుడు బూర శ్యామ్, గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు రంగు కుమార్, (పర్టిలైజర్) దారం రామ్ చందర్, అంబటి కుమార్, బందారపు రంజిత్, పిండి వెంకటేశ్వర్లు, మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎం డి ఖలీల్ పాషా, యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం విజయవంతం

-వందలాది మందికి ఉచిత వైద్య పరీక్షలు

-ప్రజల నుంచి అనూహ్య స్పందన

-ఆరోగ్య సేవల్లో కళాశాల కీలక పాత్ర




**వర్ధన్నపేట ఫిబ్రవరి 06 ( విజన్ ఆంధ్ర ) :** వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఫిబ్రవరి 6, 2026న నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరం ఘన విజయాన్ని సాధించింది. మండలంతో పాటు పరిసర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట గవర్నమెంట్ హాస్పిటల్ ఆర్.ఎం.ఓ డాక్టర్ బి. భరత్, ప్రత్యేక అతిథిగా అల్లమనేని మోహన్ రావు హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. పోషయ్య అధ్యక్షతన కార్యక్రమం సాగింది.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వివిధ వైద్య సంస్థల సహకారంతో ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ శిబిరంలో హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. సంధ్యతో పాటు డాక్టర్ సిహెచ్. స్నేహలత రెడ్డి, డాక్టర్ ఎం. రెడ్డప్ప, డాక్టర్ బి. విష్ణుకుమార్, డాక్టర్ ఏ. మధుసూదన్ రెడ్డి, డాక్టర్ సంపత్ రెడ్డి, డాక్టర్ ఎన్. శ్రీనివాస్, డాక్టర్ పి. సుధారాణి, డాక్టర్ బి. శ్వేత, కె. జోష్ణ, క్లినికల్ పాథాలజీ వాలంటీర్లు సేవలందించారు. అలాగే గవర్నమెంట్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, సర్వోదయ ఎన్జీవో సభ్యులు, ఏఎన్ఎం సిబ్బంది, మాగ్నెటిక్ థెరపీ నిపుణులు కార్యక్రమానికి పూర్తి స్థాయిలో సహకరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై రక్తపరీక్షలు, షుగర్, బీపీ, ఇతర ఆరోగ్య పరీక్షలు చేయించుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఉచిత వైద్య సేవలతో ప్రజలకు మేలు చేయడంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కీలక భూమిక పోషిస్తోందని పేర్కొన్నారు.



ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక



# గర్భిణులకు దంత వైద్యంపై అవగాహన

-గర్భిణుల ఆరోగ్యానికి నోటి సంరక్షణ కీలకం

-తల్లి ఆరోగ్యమే శిశు భవిష్యత్తు

-నిర్లక్ష్యం చేస్తే ప్రమాదమే

-డాక్టర్ భరత్ రెడ్డి సూచనలు



**వర్ధన్నపేట ఫిబ్రవరి 6 ( విజన్ ఆంధ్ర ) :** వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు నోటి పరిరక్షణపై అవగాహన శిబిరాన్ని దంత వైద్యులు డాక్టర్ భరత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలకు నోటి ఆరోగ్య ప్రాధాన్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ భరత్ రెడ్డి మాట్లాడుతూ, గర్భధారణ సమయంలో నోటి పరిశుభ్రతను నిర్లక్ష్యం చేస్తే తల్లి, బిడ్డ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. చిగుళ్ల సమస్యలు, నోటి పూత వంటి సమస్యలు ఉన్నవారికి క్లోహెక్స్ ప్లస్ మౌత్‌వాష్, ఓరల్ జెల్ పంపిణీ చేశారు. గర్భిణీలు ప్రతి త్రైమాసికంలో కనీసం ఒకసారి దంత వైద్యుని ద్వారా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే వైద్యుల సలహాతో చికిత్సలు చేయించుకోవాలని తెలిపారు. నోటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే తక్కువ బరువు పిల్లలు పుట్టడం, నెలలు నిండక ముందే ప్రసవం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. స్త్రీ వైద్యురాలు డాక్టర్ పూర్ణిమ మాట్లాడుతూ, గర్భధారణ సమయంలో మందుల వాడకం, దంత చికిత్సల విషయంలో జాగ్రత్తలు అవసరమన్నారు. హార్మోన్ల అసమతుల్యత వల్ల చిగుళ్ల వాపడం, రక్తస్రావం, నోటి పూత వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు. చిన్నచిన్న దంత చికిత్సలు, ముఖ్యంగా స్కేలింగ్ చేయించుకోవడం వల్ల ఎలాంటి హాని ఉండదని తెలిపారు. స్కేలింగ్ ద్వారా దంతాలపై పేరుకుపోయిన పాచిని తొలగించి, చిగుళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు. దీంతో గర్భిణీలు పౌష్టికాహారాన్ని సరిగా తీసుకోగలుగుతారని పేర్కొన్నారు. ఈ శిబిరానికి పెద్ద సంఖ్యలో గర్భిణీ స్త్రీలు హాజరై వైద్యుల సూచనలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం తల్లీ--బిడ్డ ఆరోగ్య పరిరక్షణకు దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

# ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు



## వరంగల్ జిల్లా ఇంచార్జ్ డీఆర్డీఓ, జెడ్పీ సీఈవో గూడూరు రాం రెడ్డి

**వరంగల్ /గీసుకొండ.ఫిబ్రవరి06(విజన్ ఆంధ్ర) :** ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని వరంగల్ జిల్లా ఇంచార్జ్ డీఆర్డీఓ, జెడ్పీ సీఈవో గూడూరు రాం రెడ్డి స్పష్టం చేశారు. గీసుగొండ మండల పరిషత్ కార్యాలయంలో గీసుగొండ, సంగెం మండలాలకు చెందిన ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రోజుకు కనీసం వంద మందికి పైగా వేతనదారులతో ఉపాధి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్రియాశీల వేతనదారుల్లో కనీసం 50శాతం మందిని పనులకు హాజరయ్యేలా మొబిలైజేషన్ చేయాలని సూచించారు. జాతీయ మస్టర్ నిర్వహణ వ్యవస్థ (ఎన్ఎంఎంఎస్) ద్వారా రోజుకు రెండు పూటల హాజరు తప్పనిసరిగా వంద శాతం నమోదు చేయాలని తెలిపారు. పనుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫిబ్రవరి నెలాఖరులోగా కార్మిక బడ్జెట్లో నిర్దేశించిన పని దినాలు పూర్తి కావాలని, త్వరలో అమలులోకి రానున్న ఎన్ఎంఎంఎస్ ముఖ గుర్తింపు హాజరు విధానానికి సిబ్బంది సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సాంకేతిక విభాగ ఈసీ కిషోర్ శిక్షణ ఇచ్చారు. సమావేశంలో అదనపు డీఆర్డీఓ శ్రీవాణి, ఎంపీడీఓలు కృష్ణవేణి, రవీందర్, ఎంపీఓలు శ్రీనివాస్, హర్షిత్, ఏపీఓలు చంద్రకాంత్, గణేష్ తో పాటు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డి.సి తండలో కాంగ్రెస్ హవా... మార్నేనికి బ్రహ్మారథం!

## -మాలోతు దేవేందర్ నాయక్ చెయ్యి గుర్తుకు ఓటేసి గెలిపించండి

## -మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పిలుపు

**వర్ధన్నపేట ఫిబ్రవరి 06 ( విజన్ ఆంధ్ర ):** వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట మున్సిపాలిటీ డి.సి తండ 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మాలోతు దేవేందర్ నాయక్‌కు మద్దతుగా నిర్వహించిన ఇంటింటి ప్రచారం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొని ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ, పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు.



ఈ సందర్భంగా దేవేందర్ నాయక్‌కు చెయ్యి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు రవీందర్ రావు పిలుపునిచ్చారు. ప్రచారంలో పాల్గొన్న రవీందర్ రావుకు స్థానికులు బ్రహ్మరథం పట్టి ఘన స్వాగతం పలికారు. కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేయగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై తమ మద్దతు ప్రకటించారు.

# మంత్రి చేతుల మీదుగా హాస్పిటల్ ప్రారంభోత్సవం



**వరంగల్ ఖిలా.ఫిబ్రవరి06(విజన్ ఆంధ్ర) :** మైనార్టీ సీనియర్ నాయకులు 25వ డివిజన్ కాంగ్రెస్ కంటెస్టెంట్ కార్పొరేటర్ కాందేట్ సయ్యద్ మోసిన్ తనయుడు డాక్టర్ సయ్యద్ అబ్దుల్ రెహమాన్ ఎల్బీనగర్ నర్సంపేట్ రోడ్డు ప్రాంతంలో ఆర్ఎక్స్ హెల్త్ క్లినిక్ ను మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసినారు ఈ సందర్భంలో మంత్రి కొండా సురేఖ సయ్యద్ మోసిన్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు ప్రజలకు ఆరోగ్యపరంగా మంచి సేవలు అందించాలి అని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, మీసాల ప్రకాష్, అయూబ్ కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు సయ్యద్ మోసిన్ కుటుంబానికి అందరూ శుభాకాంక్షలు తెలిపారు మోసిన్ కార్యకర్తలకు అభిమానులకు అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.

# మా ప్రేమను దీవించండి

## మేడారం హుండీల్లో వెలుగు చూస్తున్న కోరికల లేఖలు

## చదివి ఆశ్చర్యపోతున్న లెక్కింపు సిబ్బంది ఉద్యోగం నుంచి ప్రేమ వరకూ విన్నపాలు

**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి06(విజన్ ఆంధ్ర) :** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన సమ్మక్క-సారక్క మేడారం మహాజాతర హుండీల లెక్కింపు ప్రక్రియ హనుమకొండలో ఉత్సాహంగా కొనసాగుతోంది.

ప్రతి ఏటా భక్తులు సమర్పించే కానుకలతో హుండీలు నిండిపోతుంటాయి. అయితే ఈసారి హుండీల్లో డబ్బు, బంగారం, వెండి కానుకలతో పాటు భక్తులు రాసిన అనేక రకాల లేఖలు బయటపడటం విశేషంగా మారింది. సిబ్బందికి నవ్వులు తెప్పిస్తున్న వినూత్న విన్నపాలు కొన్ని లేఖలు చూస్తే సిబ్బందికి నవ్వు ఆపుకోవడం కూడా కష్టమవుతోంది. ఒక ప్రేమ జంట తమ కుటుంబాలు అంగీకరించి పెళ్లికి ఒప్పుకునేలా చేయాలని వేడుకుంటూ సమ్మక్క-సారక్క తల్లుల పేరుతో లేఖ రాసింది. మరికొందరు భార్యాభర్తల మధ్య గొడవలు తగ్గాలని, పిల్లలు బాగా చదవాలని, విదేశాల్లో ఉద్యోగాలు రావాలని కోరుతూ లేఖలు వేయడం కనిపిస్తోంది. హుండీ లెక్కింపులో పాల్గొంటున్న సిబ్బంది ఈ లేఖలను చదువుతూ ఆశ్చర్యపోతున్నారు. “ఇంకా ఎన్ని వింత కోరికలు చూడాల్సి వస్తాయో” అంటూ సరదాగా వ్యాఖ్యానిస్తున్నారు. మేడారం జాతర హుండీల లెక్కింపు ప్రక్రియ దాదాపు పది రోజులపాటు కొనసాగనుంది. మరెన్ని వినూత్నమైన లేఖలు బయటపడతాయోనన్న ఆసక్తి అధికారుల్లోనూ, ప్రజల్లోనూ నెలకొంది.